తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
ఎడిటర్: గడ్డం నాగరాజు గౌడ్
94949 23460

https://epaper.tharangalu.in
RNI. TELTEL / 2022 / 83463
జాతీయ దిన ప్రతిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శనివారం
28 మార్చి 2026
సంపుటి 03
సంచిక 169
పేజీలు 8
వెల రూ.5.00

Published From : Hyderabad,Circulated:Telangana,Andhrapradesh
Epaper: www.tharangalu.in.com

## లాభాల వేటలో
# నిబంధనలకు పాతర

- రాయపర్తిలో హద్దు మీరుతున్న మద్యం సిండికేట్ దందా
- ఆపేవారు.. అడ్డు చెప్పేవారు లేకపోవడంతో చక్రం తిప్పుతున్న లిక్కర్ డాన్లు
- మద్యం వ్యాపారాల ఆగడాలకు అంతులేకుండా పోతుంది
- మద్యం బాటిల్లకు స్పెషల్ స్టిక్కర్లు అంటించి ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు విక్రయం
- స్టిక్కర్లే బెల్ట్ షాప్ యజమానులకు లైసెన్స్ లు
- వైన్స్ షాప్ లో వేసిన స్టిక్కర్లు ఉంటే బహిరంగంగా మద్యం అమ్మిన సంబంధిత అధికారులు పట్టించుకోరు
- స్టిక్కర్లు లేకుండా మద్యం అమ్మిన వారిపై కేసు నమోదు చేయిస్తారు



- ముడుపులు ముట్టడంతో వైన్స్ షాపుల వైపు కన్నెత్తి చూడండి ఎక్సైజ్ అధికారులు

రాయపర్తి, మార్చి 27,తరంగాలు : రాయపర్తి మండల కేంద్రంలో మద్యం సిండికేట్ దందా హద్దులు మీరుతోంది. రాయపర్తిలోని వైన్ షాప్ యజమానులు లాభాల వేటలో ప్రభుత్వ నిబంధనలను నిలువునా పాతరేస్తూ సిండికేట్ కు తరలేపి కొత్త దంధాను షురూ చేశారు. ఆదాయం పెరగాలంటే బెల్ట్ షాపుల విధానం మేలంటూ... మద్యం సీసాలపై స్పెషల్ స్టిక్కర్లు వేసి ఎమ్మార్పీ కంటే ఎక్కువ రేటుకు బెల్ట్ షాప్ లకు మద్యం విక్రయిస్తున్నారు. దింతో బెల్ట్ షాపు నిర్వాహకులు మరింత రేటు పెంచి క్వార్టర్ పై 50 నుంచి 60 రూపాయలు తీసుకుంటున్నారని మద్యం ప్రియులు ఆరోపిస్తున్నారు. ఇదంతా ఎక్సైజ్ అధికారుల కన్సనాల్లోనే జరుగుతుందని, నెలనెలా సంబంధిత అధికారులకు ముడుపులు ముట్టడంతో వైన్ షాప్ ల వైపు కన్నెత్తి కూడా చూడడం లేదని మండల

➤ మిగతా 2వ పేజిలో..



# ఇంధన సరఫరాపై తెలంగాణ అప్రమత్తం

- ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు
- సీఎం రేవంత్ ప్రధానికి వివరాలు
- జిల్లాల వారీగా పర్యవేక్షణ.. బ్లాక్ మార్కెట్‌పై కట్టడి
- ఈవీ ప్రోత్సాహంతో ప్రత్యామ్నాయ దిశగా చర్యలు

**హైదరాబాద్, మార్చి 27తరంగాలు :** పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్రంలో ఇంధన సరఫరా అంతరాయం లేకుండా చర్యలు చేపట్టినట్లు తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న సీఎం, రాష్ట్రంలో తీసుకుంటున్న చర్యలను వివరించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసి పెట్రోల్, డీజిల్, గ్యాస్ సరఫరాపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగుతున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని వెల్లడించారు.

రాష్ట్రంలోని 33 జిల్లాల్లో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసి, నోడల్ అధికారులను నియమించినట్లు పేర్కొన్నారు. గ్యాస్ సరఫరా, పెట్రోల్, డీజిల్ విక్రయాలపై కట్టుదిట్టమైన పర్యవేక్షణతో పాటు బ్లాక్

➤ మిగతా 2వ పేజిలో..

# జూన్ 2 నుంచి తీన్మార్ మల్లన్న పాదయాత్ర

- బీసీ రాజకీయ సాధికారతే లక్ష్యం
- తెలంగాణ ఆవిర్భావ దినాన ప్రారంభం
- బీసీలకు రాజకీయ అధికారం కోసం యాత్ర
- గ్రామగ్రామాన పర్యటనతో మద్దతు సమీకరణం



**హైదరాబాద్, మార్చి 27తరంగాలు :** తెలంగాణ రాజకీయాల్లో కీలక స్థానాన్ని సంపాదించుకున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సంచలన నిర్ణయం తీసుకున్నారు. జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేపట్టనున్నట్లు ప్రకటించారు. ఈ యాత్రను ఆయన నేతృత్వంలోని 'తెలంగాణ రాజ్యాధికార పార్టీ' ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఈ పాదయాత్ర ప్రధానంగా బీసీలకు, వెనుకబడిన తరగతులకు రాజకీయ అధికారం కల్పించాలనే లక్ష్యంతో సాగనుంది. కేవలం నిరసన కార్యక్రమంగా కాకుండా, సామాజిక న్యాయం సాధించేందుకు ఉద్యమాత్మకంగా ఈ యాత్రను నిర్వహించనున్నట్లు ప్రకటించారు. రాష్ట్ర రాజకీయాల్లో బీసీల ప్రాధాన్యత పెరగాలనే అజెండాతో ముందుకు సాగనున్నట్లు తెలిపారు. గ్రామగ్రామాన పర్యటిస్తూ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడమే ఈ యాత్ర ముఖ్య ఉద్దేశంగా ఉంది. ముఖ్యంగా బీసీ వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి రాజకీయ

➤ మిగతా 2వ పేజిలో..



# కళ్యాణం.... కమనీయం

- రాష్ట్రం అంతా భక్తి మయం
- భద్రాచలంలో సీతారాముల తిరుకల్యాణం ఘన వైభవం
- ముఖ్యమంత్రి కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు
- పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాల సమర్పణతో శోభాయమానం
- రూ.351 కోట్లతో ఆలయ విస్తరణకు శ్రీకారం..
- భద్రాచలం రూపురేఖలు మారనున్నాయి

**భద్రాచలం, మార్చి 27 (తరంగాలు ప్రతినిధి):** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని భద్రాచలం శ్రీ సీతారామచంద్ర

➤ మిగతా 2వ పేజిలో..



# తల్లి కళ్ళముందే కొడుకు దుర్మరణం

- ఐనవోలు మండలం పున్నెలు క్రాస్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం
- తల్లి,కొడుకు బైక్ పై వెళుతుండగా ఢీ కొట్టిన లారీ
- కొడుకు అక్కడికక్కడే మృతి..

2

# రహదారులపై మరణం మృదంగం

- ప్రమాదకర రహదారులు
- రోడ్డు భద్రతపై ప్రశ్నలు
- అధికారుల నిర్లక్ష్యంపై వెల్లువెత్తుతున్న విమర్శలు
- రహదారి ఇంజనీరింగ్ లోపాలతోనే 60 శాతం ప్రమాదాలు



**డెస్క్, మార్చి 27 తరంగాలు** దేశవ్యాప్తంగా రహదారులు రక్తాసిక్తమవుతున్నాయి. అత్యాధునిక ఎక్స్‌ప్రెస్‌వేలు, జాతీయ రహదారుల నిర్మాణం జరుగుతున్నా, వాటిపై ప్రయాణం మాత్రం ప్రాణాపాయంగా మారుతోంది. తాజా నివేదికల ప్రకారం, గడిచిన ఏడాదిలో దేశంలో సుమారు 4.80 లక్షల రోడ్డు ప్రమాదాలు సంభవించగా, అందులో 1.77 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారు. అంటే ప్రతిరోజూ సగటున 485 మంది మరణిస్తున్నారనే చేదు నిజం వెల్లడవుతోంది. తాజాగా మార్చి 26న ఆంధ్రప్రదేశ్‌లోని మార్కాపురం వద్ద జరిగిన ప్రైవేటు బస్సు ప్రమాదంలో 13 మంది సజీవ దహనం కావడం రహదారి భద్రతపై ఉన్న డొల్లతనాన్ని మరోసారి బయటపెట్టింది. రహదారి ప్రమాదాలకు కేవలం అతివేగం లేదా డ్రైవర్ల అజాగ్రత్త మాత్రమే

➤ మిగతా 2వ పేజిలో..





# డిజిటల్ మోసాల దందా

- అరచేతిలోనే అగాధాలు
- రోజురోజుకీ పెరుగుతున్న కేసులు
- సాంకేతికతను దుర్వినియోగం చేస్తున్న సైబర్
- నేరగాళ్లుఏఐ డీప్‌ఫేక్, వాయిస్ క్లోనింగ్‌తో సరికొత్త ముప్పు

➤ మిగతా 2వ పేజిలో..


# తల్లి కళ్ళముందే కొడుకు దుర్మరణం



**వర్ధన్నపేట ప్రతినిధి, మార్చి 27,తరంగాలు :** రోడ్డు ప్రమాదంలో తల్లి కళ్ళముందే 23సంవత్సరాల కొడుకు దుర్మరణం చెందిన సంఘటన హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం పున్నేల్ క్రాస్ వద్ద జరిగింది.స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జఫర్గడ్ మండలం సాగరం గ్రామానికి చెందిన పిన్నింటి అనిల్ తన తల్లితో కలిసి బైక్ పై వెళుతుండగా ఐనవోలు మండలం పున్నేల్ క్రాస్ వద్ద వెనుక నుంచి వచ్చిన లారీ బైక్ ను ఢీకొట్టడంతో లారీ కింద పడి అనిల్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనలో కొడుకు మృతిచెందగా తల్లి బైక్ పై నుండి పక్కకు పడడంతో ఆమె ప్రాణాలతో బయటపడింది. కొడుకు మృతుని కల్లారా చూసిన తల్లి రోదన మిన్నంటింది. ఈ ఘటన ఆ కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది. మృతుడు లండన్ లో ఉన్నత చదువులు చదువుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అయితే ఈ సంఘటనలకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఇంధన సరఫరాపై తెలంగాణ అప్రమత్తం

➢ మొదటి పేజీ తరువాయి




మార్కెట్‌ను అరికట్టే చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఆసుపత్రులు, పాఠశాలలు, అనాథాశ్రమాలు, వృద్ధాశ్రమాలకు ప్రాధాన్యత క్రమంలో గ్యాస్ సిలిండర్లను సరఫరా చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రతి పెట్రోల్ బంక్‌లో ఉన్న స్టాక్, వినియోగంపై అధికారులు నిరంతరం నిఘా ఉంచుతున్నారని తెలిపారు. తెలంగాణలో సాధారణంగా రోజుకు 36,189 కిలోలీటర్ల ఇంధన వినియోగం ఉండగా, ప్రస్తుతం 1,88,210 కిలోలీటర్ల నిల్వలు ఉన్నట్లు ప్రధానికి వివరించారు.సోషల్ మీడియాలో ఇంధన కొరతపై అపోహలు సృష్టించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు సీఎం స్పష్టం చేశారు. ప్రజలు గందరగోళానికి గురికాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు.అదేవిధంగా శిలాజ ఇంధనాలపై ఆధారాన్ని తగ్గించేందుకు ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఈవీ వాహనాలపై వందశాతం రోడ్డు పన్ను, రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయింపులు కల్పించినట్లు చెప్పారు. ఈవీ తయారీ, బ్యాటరీ రంగాన్ని కూడా ప్రోత్సహిస్తున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్‌లో ఉన్న లక్షకు పైగా పెట్రోల్, డీజిల్ ఆటోలను దశలవారీగా ఈవీలుగా మార్చే ప్రణాళిక ప్రారంభించామని తెలిపారు. ఆర్టీసీలో భవిష్యత్తులో పూర్తిగా ఈవీ బస్సులను ప్రవేశపెట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ సీఎస్ కె. రామకృష్ణారావు, సీఎం ప్రధాన కార్యదర్శి వి. శేషాద్రి పాల్గొన్నారు. మొత్తం మీద రాష్ట్రంలో ఇంధన సరఫరా నిరంతరంగా కొనసాగేందుకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు సీఎం వెల్లడించారు.

# జూన్ 2 నుంచి తీన్మార్ మల్లన్న పాదయాత్ర

ప్రతినిధిత్వ లోపాలను వెలుగులోకి తీసుకురావాలని యాత్ర ద్వారా లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రజల మద్దతును కూడగట్టే ప్రయత్నం కూడా ఈ కార్యక్రమంలో భాగంగా ఉండనుంది. జూన్ 2న ప్రారంభమయ్యే ఈ సుదీర్ఘ పాదయాత్రకు సంబంధించి ఇప్పటికే ప్రణాళికలు సిద్ధమయ్యాయి. యాత్ర రూట్ మ్యాప్, దశల వారీ ప్రయాణ వివరాలు త్వరలో అధికారికంగా ప్రకటించనున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ప్రతి జిల్లాలో యాత్రకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నారు.

ఈ యాత్ర తెలంగాణ రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీసే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. బీసీ రాజకీయ సాధికారత అంశం ప్రధాన చర్చగా మారే అవకాశముంది. ఈ నేపథ్యంలో తీన్మార్ మల్లన్న పాదయాత్రకు ఎంతమేర ప్రజాదరణ లభిస్తుందో చూడాల్సి ఉంది. మొత్తంగా ఈ పాదయాత్ర రాష్ట్ర రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు నాంది పలికే అవకాశం ఉందని భావిస్తున్నారు. బీసీ వర్గాల రాజకీయ హక్కుల కోసం ఈ యాత్ర కీలక మలుపుగా మారవచ్చని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# రామ్‌చరణ్‌కు పవన్ బర్త్‌డే విషెష్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా జనసేనాని, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సోషల్ మీడియా వేదికగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. చరణ్ వ్యక్తిత్వం, కృషి, విలువలను ప్రశంసిస్తూ పవన్ రాసిన సందేశం అభిమానులను ఎంతో ఆకట్టుకుంది. నటన పట్ల అంకితభావంతో ప్రతి సినిమాను ఎంతో కష్టపడి పూర్తి చేసే చరణ్ నిబద్ధతను పవన్ ప్రత్యేకంగా కొనియాడారు. వృత్తి పరంగానే కాకుండా, వ్యక్తిగత జీవితంలోనూ చరణ్ ఉన్నతమైన విలువలను పాటిస్తాడని ఆయన పేర్కొన్నారు. కుటుంబ బంధాలకు ఇచ్చే ప్రాధాన్యత, పెద్దల పట్ల గౌరవం, తోటి నటులు మరియు సాంకేతిక నిపుణుల పట్ల చూపించే మర్యాద చరణ్‌ను ప్రత్యేక వ్యక్తిగా నిలబెడతాయని పవన్ అభిప్రాయపడ్డారు.

ముఖ్యంగా చరణ్‌లోని ఆధ్యాత్మికత, దైవభక్తి ఆయనకు ఎల్లప్పుడూ మార్గదర్శకంగా ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. చరణ్ మరెన్నో విజయాలు సాధించాలని, ఆయుష్షు, ఆరోగ్యం, ఆనందంతో జీవితాన్ని కొనసాగించాలని దేవుడిని ప్రార్థిస్తూ పవన్ కళ్యాణ్ తన శుభాకాంక్షలను ముగించారు.

# రహదారులపై మరణం మృదంగం

➢ మొదటి పేజీ తరువాయి

కారణం కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. జాతీయ స్థాయిలో జరిగిన తాజా అధ్యయనం ప్రకారం, సుమారు 59 శాతం మరణాలు వాహన చోదకుల తప్పిదం లేకుండానే జరుగుతున్నాయి. రహదారి నిర్మాణంలో ఉన్న లోపాలు, సరైన మలుపులు లేకపోవడం, 'బ్లాక్ స్పాట్స్' గుర్తించడంలో వైఫల్యం వంటి అంశాలు మృత్యువుకు ప్రధాన కారణాలుగా మారుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం దాదాపు 350 బ్లాక్ స్పాట్లను గుర్తించినట్లు చెబుతున్నా, క్షేత్రస్థాయిలో వాటి సవరణ ప్రక్రియ నత్తనడకన సాగుతుండటం గమనార్హం.

అధికారుల పర్యవేక్షణ లోపం కూడా ఈ ప్రమాదాల్లో కీలక పాత్ర పోషిస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేటు వాహనాలు, అనుమతి లేని భారీ వాహనాల రాకపోకలను అరికట్టడంలో రవాణా శాఖ విఫలమవుతోంది. ముఖ్యంగా రాత్రి వేళల్లో మరియు మధ్యాహ్నం వేళల్లో హైవేలపై పెట్రోలింగ్ వ్యవస్థ నామమాత్రంగానే ఉంటోంది. పార్లమెంటరీ కమిటీ తాజాగా 'నేషనల్ హైవే సేఫ్టీ పెట్రోల్' అనే ప్రత్యేక విభాగం అవసరమని సిఫార్సు చేసిందంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. 'గోల్డెన్ అవర్' అని పిలిచే తొలి అర గంటలో బాధితులకు వైద్యం అందకపోవడం వల్ల మరణాల సంఖ్య మరింత పెరుగుతోంది. రవాణా శాఖా మంత్రి నితిన్ గడ్కరీ గారు ఇటీవల సడక్ సురక్ష అభియాన్ కార్యక్రమంలో మాట్లాడుతూ, రహదారి భద్రత కోసం 40 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు ప్రకటించారు. కొత్తగా రాబోతున్న 'రోడ్డు సేఫ్టీ బిల్లు 2026' ద్వారా కఠినమైన నిబంధనలు అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. వాహనాల్లో ఆరు ఎయిర్‌బ్యాగులు తప్పనిసరి చేయడం, లైసెన్సుల జారీలో పారదర్శకత పెంచడం వంటి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అయినప్పటికీ, క్షేత్రస్థాయిలో ఇంజనీరింగ్ లోపాలను సరిదిద్దకుండా కేవలం జరిమానాలు పెంచడం వల్ల ప్రయోజనం ఉండదని సామాజిక కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు.

ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లోని జాతీయ రహదారులు 44 మరియు 65 లపై ప్రమాదాల తీవ్రత ఎక్కువగా ఉంది. హైదరాబాద్ శివార్లలోని రహదారులు మృత్యుపాశాలుగా మారుతున్నాయి. ప్రభుత్వం వెంటనే స్పందించి, ప్రమాదకరమైన మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు, రహదారులపై వెలుతురును పెంచాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజల భాగస్వామ్యం కూడా ఇందులో ముఖ్యమని, ప్రతి ఒక్కరూ హెల్మెట్, సీటు బెల్టు ధరించడం ద్వారా ప్రాణ నష్టాన్ని కొంతవరకు నివారించవచ్చని భద్రతా నిపుణులు సూచిస్తున్నారు.

## లాభాల వేటలో నిబంధనలకు పాతర

➢ మొదటి పేజీ తరువాయి




ప్రజలు ఆరోపిస్తున్నారు. దీన్ని ఆసరాగా తీసుకొని బెల్ట్ షాపులకు సరఫరా చేసే మద్యం సీసాల్లో కల్తీ మద్యం నింపి విక్రయిస్తున్నారని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. దీంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు మధ్యానికి బానిసై అనారోగ్యానికి గురవుతున్నారు. కల్తీ మద్యంపై నిఘా లేకపోవడంతో సిండికేట్ వ్యాపారానికి అడ్డు అదుపు లేకుండా పోతుందని మద్యం ప్రియులు వాపోతున్నారు. ఆపేవారు... అడ్డుకునేవారు ఎవరూ లేకపోవడంతో మద్యం వ్యాపారంలో ఆరితేలిన లిక్కర్ డాన్లు చక్రం తిప్పుతున్నారని మండల ప్రజలు గుసగుసలాడుతున్నారు. వైన్ షాపులో వేసిన స్టిక్కర్లు ఉంటే బెల్ట్ షాపు నిర్వాహకులు బహిరంగంగా మద్యం అమ్మిన పోలీస్,ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదు. స్టిక్కర్లు లేకుంటే మాత్రం బెల్ట్ షాపు నిర్వాహకులపై కేసులు పెడుతున్నారు. దీంతో ఆ స్టిక్కర్లే బెల్ట్ షాప్ యజమానులకు లైసెన్సుగా మారిపోయాయన్న ఆరోపణలు ఉన్నాయి. అక్రమంగా కోట్ల రూపాయల వ్యాపారం సాగుతున్న సంబంధిత అధికారులు తమకేమీ తెలియనట్లు వ్యవహరించడం గమనార్హం. ఉన్నత అధికారులు స్పందించి గ్రామాలలో విచ్చలవిడిగా వెలిసిన బెల్ట్ షాపులపై దృష్టి సాధించడంతోపాటు అక్రమార్కులకు అండగా నిలుస్తున్న సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## కళ్యాణం.... కమనీయం



స్వామి వారి తిరుకల్యాణ మహోత్సవం అపూర్వ వైభవంతో నిర్వహించబడింది. ఈ మహోత్సవం సందర్భంగా గోదావరి తీర ప్రాంతం మొత్తం ఆధ్యాత్మిక కాంతులతో వెలుగొందగా, భక్తుల జై శ్రీరామ్ నినాదాలతో క్షేత్రం మారుమోగింది. దేశం నలుమూలల నుంచి తరలివచ్చిన భక్తులు ఈ దివ్య కళ్యాణాన్ని ప్రత్యక్షంగా వీక్షించి భక్తి పరవశంలో మునిగిపోయారు. ఈ పవిత్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించడం ద్వారా సంప్రదాయాన్ని ప్రతిష్టాత్మకంగా నిలబెట్టారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ఆశీర్వచనం స్వీకరించిన ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రజల సుఖశాంతులు, ఐశ్వర్యం కోసం ప్రార్థనలు చేశారు.మిథిలా స్టేడియంలో అంగరంగ వైభవంగా జరిగిన ఈ తిరుకల్యాణ మహోత్సవంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ధనసరి అనసూయ సీతక్క, వాకిటి శ్రీహరి తదితర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఉన్నతాధికారులు, పోలీసు శాఖ అధికారులు, పెద్ద ఎత్తున భక్తులు హాజరై ఈ దివ్య ఘట్టాన్ని సాక్షిగా చూశారు. వేదమంత్రాల నడుమ జరిగిన సీతారాముల కళ్యాణం భక్తులను ఆధ్యాత్మిక లోకంలోకి తీసుకెళ్లింది. పండితుల మంత్రోచ్చారణలు, సంప్రదాయ వాద్యాల నినాదాలు, భక్తుల హర్షధ్వానాలతో కార్యక్రమం మరింత గంభీరంగా సాగింది. క్షేత్రం అంతా పూలతో, దీపాలతో అలంకరించబడడంతో పండుగ శోభ మరింత పెరిగింది.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆలయ అభివృద్ధికి సంబంధించిన కీలక నిర్ణయాన్ని ప్రకటించారు. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయ విస్తరణ కోసం తొలిదశలో రూ.351 కోట్లతో అభివృద్ధి పనులకు భూమిపూజ నిర్వహించారు. ఇందులో రూ.180 కోట్లతో ఆలయ విస్తరణ, మౌలిక సదుపాయాల కల్పన, రూ.96 కోట్లతో ఆలయ పరిసరాల అభివృద్ధి, రూ.75 కోట్లతో గోదావరి ఘాట్ అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే భద్రాచలం మరింత అభివృద్ధి చెంది జాతీయ స్థాయిలో గుర్తింపు పొందే అవకాశం ఉంది. ఈ మహోత్సవం భక్తి, సంప్రదాయం, ఆధ్యాత్మికతల సమ్మేళనంగా నిలిచింది. ప్రతి భక్తుడి హృదయంలో ఆనందాన్ని నింపిన ఈ తిరుకల్యాణం రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శ్రీ సీతారాముల ఆశీస్సులతో రాష్ట్రంలో శాంతి, సౌభాగ్యం నెలకొనాలని, ప్రతి ఇంటిలో ఆనందం వెల్లివిరియాలని భక్తులు మనసారా ప్రార్థించారు.

# డిజిటల్ మోసాల దందా

డెస్క్, మార్చి 27 దేశవ్యాప్తంగా డిజిటల్ విప్లవం ఎంత వేగంగా విస్తరిస్తుందో, అదే స్థాయిలో డిజిటల్ మోసాలు కూడా పెచ్చుమీరిపోతున్నాయి. 2026 ప్రారంభం నాటికి వెల్లడైన తాజా నివేదికల ప్రకారం, భారతదేశంలో దాదాపు 51 శాతం మంది ఇంటర్నెట్ వినియోగదారులు ఏదో ఒక రకమైన డిజిటల్ స్కామ్‌కు గురవుతున్నారు. గడిచిన ఏడాదిలో సైబర్ నేరాల సంఖ్య 29 లక్షలకు చేరడం గమనార్హం. గతంలో కేవలం లింకులు, ఓటీపీల ద్వారా జరిగిన మోసాలు ఇప్పుడు రూపుమార్చుకుని, బాధితులకు ఊపిరి ఆడనివ్వని రీతిలో అత్యాధునిక సాంకేతికతతో విరుచుకుపడుతున్నాయి. ముఖ్యంగా మెట్రో నగరాలతో పాటు ద్వితీయ శ్రేణి పట్టణాల్లో ఈ దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు కృత్రిమ మేధ ను తమ ప్రధాన ఆయుధంగా మార్చుకున్నారు. బాధితులకు తెలిసిన వ్యక్తుల గొంతును అనుకరించే 'వాయిస్ క్లోనింగ్', ముఖ కవళికలను మార్చే 'డీప్‌ఫేక్' వీడియో కాల్స్ ద్వారా మోసాలకు పాల్పడుతున్నారు. తాజాగా వెలుగులోకి వచ్చిన 'డిజిటల్ అరెస్ట్' స్కామ్‌లు ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. సిబిఐ లేదా పోలీస్ అధికారులమని చెప్పుకుంటూ వీడియో కాల్స్ చేసి, బాధితులను గంటల తరబడి గృహ నిర్బంధంలో ఉంచి లక్షలాది రూపాయలు కాజేస్తున్నారు. కేవలం మూడు సెకన్ల ఆడియో క్లిప్ ఉంటే చాలు, ఎవరి గొంతునైనా క్లోనింగ్ చేసి కుటుంబ సభ్యులను నమ్మించే స్థాయికి ఈ దందా చేరుకుంది. ఈ విపరీత పరిణామాలపై కేంద్ర ప్రభుత్వం మరియు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కఠిన చర్యలకు ఉపక్రమించాయి. సైబర్ నేరాల్లో నిధుల మళ్లింపును అడ్డుకోవడానికి 'మ్యూల్ హంటర్ ఏఐ' అనే సరికొత్త సాఫ్ట్‌వేర్‌ను 26 బ్యాంకుల్లో ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నారు. దీని ద్వారా అనుమానాస్పద ఖాతాలను తక్షణమే గుర్తించి నిలిపివేస్తున్నారు. అలాగే, సైబర్ నేరాలకు వాడే దాదాపు 9.5 లక్షల సిమ్ కార్డులను, 2.6 లక్షల మొబైల్ ఐఎంఈఐ నంబర్లను ప్రభుత్వం బ్లాక్ చేసింది. వాట్సాప్ వంటి సామాజిక మాధ్యమాలను కూడా ఈ మోసాలను అరికట్టేందుకు బాధ్యులను చేస్తూ కొత్త నిబంధనలను తీసుకువచ్చారు.

కేంద్ర హోం శాఖ ఆధ్వర్యంలోని ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేస్తోంది. ఇప్పటివరకు సైబర్ నేరగాళ్ల నుండి సుమారు 8,200 కోట్ల రూపాయలను ఫ్రీజ్ చేసి బాధితులకు తిరిగి అందజేయడం విశేషం. అయినప్పటికీ, అంతర్జాతీయ ముఠాలు విదేశీ సర్వర్ల ద్వారా దాడులు చేస్తుండటం దర్యాప్తు సంస్థలకు సవాలుగా మారింది. ఇన్వెస్ట్‌మెంట్ స్కామ్‌లు, పార్ట్ టైమ్ జాబ్ ఆఫర్లు, ఫేక్ లోన్ యాప్‌ల ద్వారా సామాన్యుల కష్టార్జితాన్ని లూటీ చేస్తున్నారు. ప్రతిరోజూ సగటున 13 మోసపూరిత సందేశాలు భారతీయుల ఫోన్లకు చేరుతున్నాయని గణాంకాలు చెబుతున్నాయి. డిజిటల్ ప్రపంచంలో అప్రమత్తతే అసలైన కవచమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. గుర్తుతెలియని వ్యక్తుల నుండి వచ్చే వీడియో కాల్స్, వాయిస్ నోట్స్ విషయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. ఏదైనా అనుమానం వస్తే వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ '1930' కి ఫిర్యాదు చేయాలని అధికారులు కోరుతున్నారు. బ్యాంకు అధికారులు ఎప్పుడూ ఫోన్లో వ్యక్తిగత వివరాలు, పిన్ నంబర్లు అడగరనే ప్రాథమిక విషయాన్ని గుర్తుంచుకోవాలని, ప్రలోభపెట్టే ప్రకటనలను నమ్మి అపరిచిత యాప్‌లను డౌన్‌లోడ్ చేయవద్దని హెచ్చరిస్తున్నారు.

## పశ్చిమాసియా సంక్షోభంపై కేంద్రం అప్రమత్తం


- **సీఎంలతో ప్రధాని సమావేశం**
- **ఇంధన, నిత్యావసర సరఫరా భద్రతపై దృష్టి**
- **రాష్ట్రాలతో సమన్వయానికి ప్రధాని పిలుపు**
- **రాజ్‌నాథ్ నేతృత్వంలో మంత్రుల బృందం ఏర్పాటు**




న్యూఢిల్లీ, మార్చి 27 పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధం ఐదో వారంలోకి ప్రవేశించిన నేపథ్యంలో దేశంలో ఇంధన, నిత్యావసర వస్తువుల సరఫరా అంతరాయం కలగకుండా కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రాల ముఖ్యమంత్రులతో వర్చువల్ సమావేశం నిర్వహించారు. ప్రస్తుత భౌగోళిక రాజకీయ అనిశ్చితి పరిస్థితుల్లో దేశీయ ఇంధన భద్రతను కాపాడటమే ప్రధాన లక్ష్యంగా ఈ సమావేశం జరిగింది. నిత్యావసర వస్తువుల సరఫరాలో ఎలాంటి విఘాతం లేకుండా రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రధాని సూచించారు. ప్రజల అవసరాలను తీర్చడంలో కేంద్రం, రాష్ట్రాలు కలిసి 'టీమ్ ఇండియా'గా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ సంక్షోభం దీర్ఘకాలం కొనసాగే అవకాశం ఉందని ప్రధాని హెచ్చరించారు. కొవిడ్-19 సమయంలో మాదిరిగా కేంద్ర, రాష్ట్రాల మధ్య సమన్వయం అత్యవసరమని పేర్కొన్నారు. రాష్ట్రాల నుంచి వచ్చే సూచనల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని కేంద్రం వెల్లడించింది. ఎన్నికల నియమావళి అమలులో ఉన్న తమిళనాడు, బంగాల్, అసోం, కేరళ, పుదుచ్చేరిలో సీఎంల స్థానంలో చీఫ్ సెక్రటరీలు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశానికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, హోం మంత్రి అమిత్ షా హాజరయ్యారు. అలాగే పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా పాల్గొన్నారు.ఇక పశ్చిమాసియా సంక్షోభ ప్రభావాన్ని ఎదుర్కోవడానికి కేంద్రం కీలక చర్యలు చేపట్టింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో అనధికారిక మంత్రుల బృందాన్ని ఏర్పాటు చేసింది. ఈ బృందంలో అమిత్ షా, నిర్మలా సీతారామన్, హర్దీప్ సింగ్ పురి సభ్యులుగా ఉన్నారు. ఈ బృందం దేశంలో తలెత్తే ఇంధన, ఆర్థిక సమస్యలను సమీక్షిస్తూ తగిన చర్యలు తీసుకోనుంది. పశ్చిమాసియా ఉద్రిక్తతల వల్ల పెరుగుతున్న చమురు, గ్యాస్ ధరల ప్రభావాన్ని తగ్గించేందుకు కేంద్రం చర్యలు చేపడుతోంది.అంతకుముందు ఈ అంశంపై కేంద్రం అఖిలపక్ష సమావేశం నిర్వహించి రాజకీయ పార్టీలకు వివరించింది. పార్లమెంటు ఉభయ సభల్లో కూడా ప్రధాని నరేంద్ర మోదీ పరిస్థితిపై ప్రకటన చేశారు. మొత్తంగా దేశంలో సరఫరా వ్యవస్థ సజావుగా కొనసాగేందుకు కేంద్రం, రాష్ట్రాలు కలిసి చర్యలు చేపడుతున్నాయి. సంక్షోభ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనే దిశగా ప్రభుత్వం కట్టుదిట్టమైన ప్రణాళికలు రూపొందిస్తోంది.

THARANGALU DAILY NEWS
శనివారం, 28 మార్చి, 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

# వర్ధన్నపేటలో వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం





- లోక కళ్యాణం కోసం దివ్య క్రతువు కార్యక్రమంలో పాల్గొన్న ఈగ మల్లేశం

**వర్ధన్నపేట ప్రతినిధి, మార్చి 27,తరంగాలు :** వర్ధన్నపేట పట్టణంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై భక్తి పారవశంతో పాల్గొన్నారు. పట్టణం మొత్తం ఆధ్యాత్మిక వాతావరణంలో కళకళలాడింది.ఈ వేడుకల్లో కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.ముందుగా వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి ఆయనకు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఈగ మల్లేశం కు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ కక్కే సారయ్య, కరిమిల్ల సంపత్ రావు, కొండేటి సత్యం, యుగంధర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# గడ్డి మందును పూర్తిగా నిషేధించాలి

- ఆత్మహత్యలకు ఆయుధంగా మారిన పారాక్వాట్
- నిషేధమే దీనికి పరిష్కారం
- గడ్డి మందు పర్యావరణం, ఆరోగ్యానికి అత్యంత ప్రమాదకరం
- పారాక్వాట్‌తో రైతులు,ప్రజల ప్రాణాలకు ముప్పు
- ఐఎంఏ సహా వైద్య వర్గాల నుంచి గడ్డి మందు నిషేధానికి బలమైన మద్దతు పెరిగింది
- ప్రాణాంతక గడ్డి మందుపై కేంద్రం తక్షణ చర్యలు తీసుకోవాలి
- వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య



**న్యూఢిల్లీ, మార్చి 27,తరంగాలు :** దేశవ్యాప్తంగా తీవ్ర ఆరోగ్య, పర్యావరణ ప్రమాదాలకు కారణమవుతున్న పారాక్వాట్ డైక్లోరైడ్ (గడ్డి మందు) అనే అత్యంత ప్రమాదకర హెర్బిసైడ్‌పై తక్షణమే పూర్తి నిషేధం విధించాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కేంద్ర ప్రభుత్వాన్ని లోక్‌సభలో డిమాండ్ చేశారు. శుక్రవారం పార్లమెంట్ జీరో అవర్‌లో ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ ఎంపీ ఆందోళన వ్యక్తం చేశారు.

పారాక్వాట్ డైక్లోరైడ్ (గడ్డి మందు) వినియోగం వల్ల నేల, నీరు, ఇసుక తీవ్రంగా కాలుష్యం అవుతున్నాయని, దీని ప్రభావం వ్యవసాయ వ్యవస్థలపై తీవ్రమవుతోందని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు. ఇది కేవలం పర్యావరణానికే కాకుండా ప్రజల ఆరోగ్యానికి కూడా ప్రాణాంతక ముప్పుగా మారిందని హెచ్చరించారు.

అత్యంత ఆందోళనకర విషయం ఏమిటంటే, ఈ రసాయనం గ్రామీణ ప్రాంతాల్లో ఆత్మహత్యలకు “మరణాయుధం”గా మారిందని ఎంపీ పేర్కొన్నారు. పారాక్వాట్ సేవించిన సందర్భాల్లో దాదాపు 100 శాతం మరణాలు సంభవిస్తున్నాయని, దీనికి ఇప్పటివరకు సమర్థవంతమైన యాంటిడోట్ లేకపోవడం పరిస్థితిని మరింత విషమం చేస్తోందని అన్నారు.తెలంగాణలోని వరంగల్ సహా పలు జిల్లాల్లో ఇది ఆత్మహత్యలకు సులభంగా అందుబాటులో ఉండే ప్రమాదకర సాధనంగా మారిందని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు, పర్యావరణం, సామాన్య ప్రజల ప్రాణాలను కాపాడేందుకు పారాక్వాట్ డైక్లోరైడ్ (గడ్డి మందు) తయారీ, విక్రయం, వినియోగంపై సంపూర్ణ నిషేధం విధించాలని ఎంపీ కేంద్రాన్ని కోరారు.ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తెలంగాణ సహా పలువురు వైద్య నిపుణులు, ప్రజాప్రతినిధులు కూడా ఇదే అంశంపై ఇప్పటికే హెచ్చరికలు జారీ చేస్తూ నిషేధం కోసం ఒత్తిడి తెస్తున్నారని ఎంపీ గుర్తుచేశారు. ప్రమాదకర రసాయనాలకు బదులుగా సురక్షిత ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించడంతో పాటు అవగాహన కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని కేంద్ర ప్రభుత్వాన్ని ఎంపీ డా.కడియం కావ్య కోరారు.

# జన్ విశ్వాస్ సవరణ బిల్లును వ్యతిరేకించిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య



**న్యూఢిల్లీ, మార్చి 27,తరంగాలు :** జన్ విశ్వాస్ (సవరణ) బిల్లును లోక్‌సభలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య వ్యతిరేకించారు. వ్యాపార సౌలభ్యం పేరుతో తీసుకొస్తున్న ఈ బిల్లులో పలు కీలక నిబంధనలను డీక్రిమినలైజ్ చేయడం వల్ల నియంత్రణ వ్యవస్థ బలహీనపడే ప్రమాదం ఉందని ఎంపీ ఆందోళన వ్యక్తం చేశారు.ప్రత్యామ్నాయ అమలు విధానాలు బలంగా లేకుండా చట్టపరమైన శిక్షలను తగ్గించడం వల్ల ఉల్లంఘనలు పెరిగే అవకాశం ఉందని, ముఖ్యంగా ప్రజా ఆరోగ్యం, పర్యావరణం, కార్మిక హక్కుల వంటి కీలక రంగాలు దెబ్బతినే ప్రమాదం ఉందని హెచ్చరించారు. వ్యాపారాలకు అనుకూలత కల్పించడమే కాకుండా ప్రజల హక్కులు, భద్రతను కాపాడే బాధ్యత కూడా ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. ఇలాంటి కీలక సవరణలపై విస్తృత చర్చ జరిపి, అన్ని వర్గాల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య డిమాండ్ చేశారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

- రైతులు జొన్నలు పూర్తిగా ఎండిన తర్వాతే మార్కెట్ కు తీసుకురావాలి... మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి.



**కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, మార్చి. 27, తరంగాలు:** శనివారం కేసముద్రం పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ నందు మొక్కజొన్నలకొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ ఎమ్మెల్యే మాట్లాడుతూ మొక్కజొన్న విక్రయించే రైతులకు ఎలాంటి ఆటంకాలు కలుగకుండా ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులు పర్యవేక్షిస్తూ విక్రయాలలో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు, మొక్కజొన్న చివరి గింజ వరకు ప్రభుత్వం గిట్టుబాటు ధరతో కొనుగోలు చేస్తుంది రైతులు ఎవ్వరు గానీ అధైర్య పడవద్దని మీయొక్క పంటను దళారుల చేతికి పంపించొద్దని సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం, ఈ ప్రజా ప్రభుత్వం ,రైతన్నలకు ఎప్పుడు అండదండగా వారి వెన్నంటే నిలుస్తుంది అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి ,మున్సిపల్ చైర్మన్ బానోత్ సునీత వెంకన్న నాయక్ , వైస్ చైర్మన్ అల్లం రమా నాగేశ్వరరావు, మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, అంబటి మహేందర్ రెడ్డి, మాజీ చైర్మన్ నీలం దుర్గేష్, ట్రాన్స్ పోర్ట్ అథారిటీ సభ్యులు రావుల మురళీ,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు దస్రు నాయక్, కౌన్సిలర్ తరాల వీరేష్ యాదవ్, మార్కెట్ పాలకవర్గం సభ్యులు చిదురాల వసంతరావు,అయూబ్ ఖాన్, సంకేపల్లి నారాయణరెడ్డి, యాదగిరి, బండారి వెంకన్న,మధుగిరి సాంబయ్య ,రడం శ్రీనివాస్, కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, భులోక రెడ్డి,మార్కెట్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి అమరలింగేశ్వర్, పి ఏఎస్ సి ధనసరి సీఈఓ మల్లారెడ్డి, కేసముద్రం వ్యవసాయ శాఖ అధికారి వెంకన్న,లు వార్డుల ప్రస్తుత కౌన్సిలర్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు , మహిళా మణులు ,సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మార్చి 30న లేబర్ కోడ్స్ ప్రతుల దగ్ధం



**తొర్రూర్ మార్చి 27 తరంగాలు**

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పెట్టుబడిదారులకు అనుకూల లేబర్ కోడ్స్ అమలు నిలిపివేయాలని మార్చి 30న లేబర్ కోడ్స్ ప్రతుల దగ్ధం జయప్రదం చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా( టియుసిఐ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. నేడు తొర్రూరులోని టియుసిఐ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో రవి హాజరై ప్రసంగించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో 45 కోట్ల మంది కార్మికుల హక్కులను కాలరాస్తున్న లేబర్ కోడ్స్ అమలులో నిలిపివేయాలని కార్మిక వర్గం రైతాంగం ప్రజానీకం తీవ్ర నిరసన వ్యక్తం చేసిన అమలకు పూనుకోవటం సరికాదని అన్నారు. కార్పొరేట్ గుత్త పెట్టుబడిదారులకు అనుకూలంగా కార్మికులను ఏదేచ్ఛగా దోచుకోవటానికి మోడీ ప్రభుత్వం పచ్చ జెండా ఏప్రిల్ ఒకటి నుంచి అమలకు కోరుకుంటుందని అన్నారు. కార్మికులు యూనియన్ పెట్టుకునే హక్కు వేతనాలు పెంచకపోతే సమ్మె చేసే హక్కు అక్రమ తొలగింపులకు వ్యతిరేకంగా మాట్లాడే హక్కును కోల్పోతున్నారని అన్నారు. ఇది రాజ్యాంగ వ్యతిరేకమని గతంలో కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కులను ఇది పూర్తిగా కాలరాస్తున్నాయని అన్నారు. ఎనిమిది గంటల పనిని 12 గంటలకు పెంచుతూ మహిళలు రాత్రి వేళల్లో కూడా ప్రమాదకరమైన ఫ్యాక్టరీలలో పనిచేయటానికి అనుమతినిస్తున్న ఈ లేబర్ కోడ్స్ ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ లేబర్ కోడ్స్ అమలు చేయమని తీర్మానం చేయాలని రవి డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో టియుసిఐ తొర్రూర్ ఏరియా కమిటీ అధ్యక్షులు శ్రీరాం పుల్లయ్య అమాలి యూనియన్ నాయకులు వడ్లకొండ లచ్చయ్య వై యాదయ్య గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు గుండాల సోమనర్సయ్య పెయింటర్స్ యూనియన్ నాయకులు పుల్లయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మంగళపల్లి రామస్వామి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం మార్చి 30న లేబర్ కోడ్స్ దగ్ధం చేయాలనే పోస్టర్స్ ను విడుదల చేశారు.

# దుబ్బ ఇసుకతో సిసి రోడ్లు


- అధికారులు, కాంట్రాక్టు కుమ్మక్కై సిసి రోడ్ల నాణ్యతకు పాతరేసుతున్నారు.



**ఇల్లందు ప్రతినిధి మార్చి 27, ( తరంగాలు):** బాలాజీ నగర్ పంచాయతీలో అధికారులు, కాంట్రాక్టర్ కుమ్మక్కై సీసీ రోడ్ల నిర్మాణా నాణ్యతకు పాతరేసి దుబ్బ ఇసుకతో పనులు సాగిస్తున్నారని స్థానిక ప్రజలు తెలిపారు . ఏఈ కి ఫోన్ చేసినా ఫోన్ లిఫ్ట్ చేయకుండా వ్యవహరించడంపై ప్రజలు ఆగ్రహిస్తున్నారు. ఎన్నో ఏళ్లగా రోడ్లు రాక ఇబ్బంది పడుతున్న పంచాయతీలకు, రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధే లక్ష్యంగా సీసీ రోడ్లకు నిధులు కేటాయిస్తుందని,ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేసి నాణ్యత ప్రమాణాలు పాటించాలని చూసిస్తున్న , కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో సిసి రోడ్లు సంవత్సర కాలానికి బీట్లు భారీ పోతున్నాయని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే ఏఈ సదురు కాంట్రాక్టర్ పై దృష్టి సారించాలని కోరారు. అలాగే వేసిన రోడ్లకు బిల్లులు నిలిపివేయాలని కోరుతున్నారు

# వినోభానగర్ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం





**సైనిక్ పురి, మార్చి 27 (తరంగాలు ):** వినోభా నగర్‌లోని శ్రీ శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని వేదపండితుల నేతృత్వంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.కళ్యాణానికి ముందు శ్రీ సీతారాముల ఎదుర్కోల ఉత్సవం జరిగింది. రామచంద్రుని సొన్నటి ఇందిర--రామనరసింహులు గృహం నుండి, సీతమ్మవారిని జరిపిటీ అంజలిదేవి--ఆంజనేయులు గృహం నుండి దేవాలయానికి ఎదుర్కొని తీసుకువచ్చారు.ఈ కళ్యాణం ఆదర్శ దంపతుల అనుబంధానికి, ధర్మ పరిరక్షణకు ప్రతీకగా నిలుస్తుందని పండితులు పేర్కొన్నారు. వేడిని తట్టుకోవడానికి భక్తులకు మజ్జిగను, కళ్యాణానంతరం వడపప్పు, పానకం, లడ్డు ప్రసాదాన్ని అందించారు. లడ్డు ప్రసాదానికి చల్లా కృష్ణమూర్తి--ఇందిర దంపతులు ద్రవ్యాన్ని సమర్పించారు. అనంతరం అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు.పుర ప్రముఖులు, ఆలయ కమిటీ సభ్యులు, జీవితకాల సభ్యులు, దాతలు, భక్తులు 1200 మందికి పైగా ఉత్సాహంగా పాల్గొని కళ్యాణాన్ని భక్తిశ్రద్ధలతో దర్శించారు.

# కాకతీయ నగర్ లో సీతారాముల కళ్యాణ మహోత్సవం

**ఇల్లందు ప్రతినిధి మార్చి 27, ( తరంగాలు):** ఇల్లందు పట్టణ కాకతీయ నగర్ లో మేరు సంఘం ఆధ్వర్యంలో. గత 25 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న శ్రీ సీతారాముల కళ్యాణం ఈ సంవత్సరం కూడా అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన తొమ్మిదవ వార్డ్ కౌన్సిలర్ గందె సదానందం పద్మ ని మేరు సంఘం కమిటీ వారు సన్మానం చేయడం జరిగినదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేరు సంఘం అధ్యక్షులు సింగు రమేష్, దీకొండ నాగరాజు, కీర్తి సత్యనారాయణ, గూడూరు శ్రీనివాస్,దీకొండ రాజారావు, కీర్తి ప్రసాద్ తదితరులు పాల్గొనడం జరిగినది.



## అంగరంగ వైభవంగా సీతారామ కళ్యాణం మహోత్సవం




**కేసముద్రం,మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,మార్చి. 27,తరంగాలు**:శనివారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని రేకుల తాండాలో శ్రీ హనుమాన్ ఆలయంలో, మున్సిపల్ చైర్ పర్సన్ ఆధ్వర్యంలో శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం అంగరంగా వైభవంగా, ఘనంగా నిర్వహించారు. ఈ దివ్య కళ్యాణ మహోత్సవం సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత వెంకన్న దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.బానోత్ శ్రీను దంపతులు,భూక్యా నరేష్ దంపతులు,బోడ బాలు దంపతులు,బానోత్ వీరు సరిత, దంపతులు బానోత్ మహేష్ దంపతులు,తేజావత్ మహేష్ దంపతులు,బానోత్ భద్రు దంపతులు,గణేష్ దంపతులు,భీమన్న దంపతులు,వెంకన్న,సేవల్,తరుణ్,దుర్గ ప్రసాద్,నితిన్,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో మజ్జిగ బెల్లం పానకం పంపిణీ






**జఫర్గడ్ ప్రతినిధి, మార్చ్ 27,(తరంగాలు ):**శ్రీరామ నవమి పర్వదినోత్సవ వేడుకలకు హాజరైన భక్తులకు ఆర్యవైశ్యులు పులిహోర,మజ్జిగ,పానకం పంపిణీ చేసారు. శుక్రవారం స్థానిక రామాలయంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం కన్నులపండువగా జరిగింది. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. హాజరైన భక్తులకు ఇబ్బందులు కలుగకుండాజఫర్ గడ్ మండలఆర్యవైశ్య సంఘం, వాసవిక్లబ్,వాసవి,వందన,మౌనిక ఆధ్వర్యంలో పులిహోర ,మజ్జిగ, పానకం పంపిణీ చేసారు .ఈ కార్యక్రమంలో వైశ్య సంఘం కోశాధికారి ఇమ్మడి అశోక్ , మాధవి, వాసవిక్లబ్ ప్రతినిధులు బజ్జూరి సుధీర్ ,ఇమ్మడి అనీల్ , జోన్ చైర్మన్ గందె సోమన్న, బెలిదె హరిశంకర్ ,బజ్జూరి సంతోష్ ,చలమయ్య,అంచూరి శ్రీనివాస్ ,పట్టూరి శ్రీధర్, నిఖిల్, శ్యామల్, శశాంక్, మహిళా ప్రతినిధులు దాంశెట్టి శ్రావ్య,గందె సమత,చంద దివ్య, తదితరులు హాజరయ్యారు.

## లాల్ సింగ్ తండాలో అంగరంగ వైభవంగా కళ్యాణం

- హాజరైన సర్పంచ్ భూక్యా సావిత్రికోటేశ్వరరావు.



**పాలేరు ఆర్సీ, మార్చి 27 (తరంగాలు) :** కూసుమంచి మండలంలోని లాల్ సింగ్ తండా గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో శుక్రవారం రాములోరి కళ్యాణం అంగరంగవైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సర్పంచ్ దంపతులు భూక్యా సావిత్రకోటేశ్వరావు దంపతులు ముఖ్య అతిథులుగా హాజరై స్వామివారి కళ్యాణం కడు రమణీయంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాహ్మణోత్తముల వేదమంత్రాల నడుమ జగదభిరాముని కళ్యాణ ఘట్టం కన్నుల పండువలా నిర్వహించారు. కళ్యాణం అనంతరం గ్రామంలో అన్నప్రసాద వితరణ గావించారు. కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనం చేసుకున్నారు. కార్యక్రమం అంతా భక్తిశ్రద్ధలతో పూర్తి చేసినట్లు సర్పంచ్ సావిత్రి ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డుసభ్యులు, బాధావత్ నాగు దంపతులు,గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కనుల పండువగా శ్రీరామనవమి వేడుకలు




**కేసముద్రం,మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, మార్చి. 27, తరంగాలు**:మున్సిపాలిటీ కేసముద్రం విలేజ్లో కనులపండువగా శ్రీరామనవమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. స్థానిక ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో రామాలయాల్లో సీతారాముల కళ్యాణోత్సవాన్ని పురోహితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. సీతారాముల కళ్యాణ మహోత్సవంలో స్థానిక కౌన్సిలర్ కనుకుల సుభద్రా రాంబాబు పీటలపై కూర్చొని కళ్యాణ మహోత్సవం జరిపించడం జరిగింది. వారితోపాటు స్థానిక కౌన్సిలర్లు వేముల భారతి, వల్లందాస్ ఉమా, రావుల వినయ్ రెడ్డి, మేకల శారద, ఈ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. వేకువజామునే స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు చేశారు. అభిజిత్ లగ్నంలో జరిగిన కళ్యాణాన్ని తిలకించి స్వామివారి ముత్యాల తలంబ్రాలను దర్శించుకున్నారు. భక్తులకు పానకం, వడపప్పు పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు. శోభాయాత్ర సాయంతం వీధుల్లో నిర్వహించిన స్వామివారి శోభాయాత్ర భక్తుల జయజయధ్వానాల మధ్య కోలాహలంగా సాగింది.జై శ్రీరామ్ నినాదాలతో కేసముద్రం పురవీధులు మారుమోగాయి.వేడుకల విశేషాలు:శాస్త్రోక్త కళ్యాణం: స్థానిక పురాతన రామాలయంలో అర్చకులు వేదమంత్రాల సాక్షిగా సీతారాముల కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామివారి ముత్యాల తలంబ్రాలను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళా భక్తులు గ్రామ ప్రజలు భారీగా తరలివచ్చి సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు.


## కూసుమంచి తహసీల్దార్ బదిలీ



**పాలేరు ఆర్సీ, మార్చి 27 (తరంగాలు) :** కూసుమంచి మండలతహసీల్దార్ గా విధులు నిర్వహిస్తున్న రవి కుమార్ ముదిగొండ మండల తహసీల్దార్ గా బదిలీ అయ్యారు. ఇందుకు సంబంధించిన జీవో కలెక్టర్ విడుదల చేశారు. బదిలీ అయిన వారంతా తమకు కేటాయించిన మండలాలలో రిపోర్ట్ చేయాలని తెలిపారు. కూసుమంచి తహసీల్దార్ గా ఖమ్మం అర్బన్ మండలంలో తహసీల్దార్ గా విధులు నిర్వర్తిస్తున్న సైదులు రానున్నారు. శుక్రవారం శ్రీరామ నవమి సందర్భంగా సెలవు కావడంతో శనివారం ఆయన బాధ్యతలు చేపట్టనున్నట్లు సమాచారం.

## సహచట్టానికి తూట్లు పొడిచిన ఫైర్ ఆఫీసర్

**పాలేరు ఆర్సీ, మార్చి 27 (తరంగాలు) :**



సామన్యుని చేతిలో వజ్రాయుధంలా ఉన్న సమాచార హక్కు చట్టం కూసుమంచి మండలంలోని కొంతమంది అధికారుల తీరుతో అభాసుపాలవుతుంది. కూసుమంచి మండలకేంద్రంలోని ఫైర్ స్టేషన్ అధికారికి ఓ సామాజిక కార్యకర్త సమాచారం కోసం దరఖాస్తు చేసుకోగా స్టేషన్ లోని ప్రజాసమాచార అధికారి అడిగిన సమాచారానికి సంబంధంలేని కాఫీలను అందజేయడంతో, అధికారులు సహచట్టంపై ఎంత నిబద్ధతతో వ్యవహరిస్తున్నారో అర్ధమవుతుంది. అడిగిన సమాచారం సంబంధిత కార్యాలయం ముద్రకానీ, సంబంధిత అధికారి సర్టిపై చేసినట్లు గాని లేకుండా ఇష్టం వచ్చిన తీరుగా ఇచ్చి చేతులు దులుపు కున్నట్లు సదరు దరఖాస్తు దారుడు తెలిపారు. సహచట్టం 2005 ప్రకారం కోరిన సమాచారం ఇవ్వకుండా దాటవేసే ధోరణిలో సమాచారం అందడంతో, సమాచార హక్కు చట్టం కమిషన్ కు, లోకాయుక్తకు అప్పీల్ చేయనున్నట్లు తెలిపారు.

## శ్రీరామనవమి ఉత్సవాల్లో పాల్గొన్న కర్తాల్ మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు దశరథ్ నాయక్

- శ్రీ సీతారాముల ఆశీస్సులు కడ్తాల్ మండల ప్రజలందరికీ ఉండాలని ప్రత్యేక పూజలు




**కల్వకుర్తి మార్చ్ 27 తరంగాలు ప్రతినిధి.**
కర్తాల్ మండల కేంద్రంలో శ్రీరామనవమి పురస్కరించుకుని శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కడ్తాల్ మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ కడ్తాల్ పరిధిలో వాడవాడల అంగరంగ వైభవంగా జరిగాయి.కర్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ జరిగిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. శ్రీ సీతారాముల ఆశీస్సులతో కర్తల్ మండల ప్రజలందరూ సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు. బిఆర్ఎస్ నాయకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాంపూర్ ప్రజలు ఎల్లప్పుడూ సంతోషంగా ఉండాలని సీతారాముల కళ్యాణం లో ప్రత్యేక పూజలు

- సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్




**కల్వకుర్తి మార్చ్ 27 తరంగాలు ప్రతినిధి**
రాంపూర్ గ్రామంలో శ్రీ హనుమాన్ దేవాలయం ముందు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల-శ్రీశైలం యాదవ్ దంపతులు సీతాదేవి తరపున మరియుహనుమాన్ దేవాలయ కమిటీ చైర్మన్ మాదు వెంకట్ రెడ్డి-జ్యోతి దంపతులు శ్రీరాముడు తరపున కళ్యాణ వేదికలో కూర్చొని శ్రీ సీతారాముల కల్యాణాన్ని వేద పండితుల మరియు గ్రామ ఉపసర్పంచ్, గ్రామ పెద్దల, వార్డు సభ్యుల, హనుమాన్ దేవాలయ కమిటీ సభ్యుల, మరియు గ్రామ యువ నాయకుల, గ్రామ ప్రజల సమక్షంలో అంగరంగ వైభవంగా జరిపించడం జరిగింది.కళ్యాణంలో పాల్గొని అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు.ఈ కార్యక్రమంలో రాంపూర్ గ్రామ సర్పంచ్ ముట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్, ఉప సర్పంచ్ సప్పిడి ఆంజనేయులు ముదిరాజ్, హనుమాన్ దేవాలయ కమిటీ చైర్మన్ మధు వెంకట్ రెడ్డి, కమిటీ సభ్యులు, వార్డు సభ్యులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు,మాజీ ఉపసర్పంచ్లు, మాజీ వార్డు మెంబర్లు, మరియు గ్రామ పెద్దలు, మరియు గ్రామ యువ నాయకులు, యువకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం



**ఇల్లందు ప్రతినిధి మార్చి 27, ( తరంగాలు):**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణంలోని 3, 7,12,13,14,16,17 వార్డులోని ప్రజల ఆహ్వానం మేరకు సీతారాముల కళ్యాణ మహోత్సవనికి హాజరైన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు మడుగు సాంబమూర్తి, ప్రజలందరితో కలిసి రాముల వారి కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించారు.ఆ శ్రీరాముని సన్నిధిలోని తీర్థ ప్రసాదాలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, ఆ శ్రీరాముల వారి దయ ప్రతి ఒక్కరిపై ఉండాలని, భగవంతున్ని మనస్ఫూర్తిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట స్థానిక వార్డు ప్రజలు తదితరులు ఉన్నారు.

THARANGALU DAILY NEWS
శనివారం, 28 మార్చి, 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య



**జఫర్‌గడ్ ప్రతినిధి, మార్చ్ 27,(తరంగాలు):** స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి ఆదేశాల మేరకు మండల కేంద్రంలో తాటికాయల శోభన్ బాబు తల్లి తాటికాయల నర్సమ్మ మరణించినందున వారి పార్థివ దేహాన్ని స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య సందర్శించి పూలమాలవేసి నివాళు లర్పించినారు.వారి తో పాటు మార్కెట్ డైరెక్టర్ బాబుమంచాల అనిల్, మాజీ ఎంపీటీసీ తాటికాయలు ఎల్లయ్య ప్రజా ప్రతినిదులు , ముఖ్య నాయకులు , పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## సిర్సనగండ్ల బ్రహ్మోత్సవాల భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రం

### ముఖ్య అతిథిగా పాల్గొన్న టాస్క్. సి.ఓ.ఓ.సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి




**కల్వకుర్తి. మార్చి 27 తరంగాలు ప్రతినిధి**
మాడుగుల మండలం ఇర్విన్ గ్రామంలోసిర్సనగండ్ల శ్రీ సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తుల సౌకర్యార్థం ఇర్విన్ గ్రామ సర్పంచ్ కోటేశ్ మరియు ఉప సర్పంచ్ దళపతి గౌడ్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని.ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులుడ టాస్క్-సి.ఓ. ఓ.సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పాల్గొని ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూవేసవి కాలంలో భక్తులకు తాగునీరు వంటి సౌకర్యాలు కల్పించడం ఎంతో గొప్ప సేవ అని,ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని, యువత ముందుకు వచ్చి ప్రజలకు సేవ చేయాలని,ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులకు అభినందనలు తెలిపారు.అలాగే ఈ సందర్భంగాఇర్విన్ గ్రామ కాంగ్రెస్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి,జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలోసర్పంచ్ బావండ్లపల్లి కోటయ్య, ఉపసర్పంచ్ గాదెమోని దళపతి గౌడ్ వార్డ్ మెంబర్స్ పల్లెటి రాములు, బావండ్లపల్లి నరేష్, ఆర్కంటి కిరణ్,కాంగ్రెస్ నాయకులు సూదిని శేఖర్ రెడ్డి,బొడ్డు యాదయ్య, పగుడాల కొండయ్య, బొడ్డు శంకర్,సయ్యద్ మీర్,గాదెమోని మల్లేష్ గౌడ్,సయ్యద్ సలీం,గాదెమోని చంద్రశేఖర్,జవాజి మొగులాల్ గౌడ్,ఎనమల గోవర్ధన్,జవాజి కాటం గౌడ్,బూడిది జంగయ్య,మసూద్, బాతుక కొండల్ యాదవ్,సీమర్ల పవన్,కొప్పుల నాగరాజు, మహిముద్, శ్రీకాంత్ లతో పాటు యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్ర స్వామివారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న

### గంట సంజీవ రెడ్డి ,అల్లం రమ-నాగేశ్వర్ రావు



కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, మార్చి. 27, తరంగాలు:కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో శ్రీరామ మందిరం ఆలయంలో శ్రీరామనవమి పండుగ సందర్భంగా నిర్వహించిన శ్రీ సీతారామచంద్ర స్వామివారి కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ మహోత్సవంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి తో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కేసముద్రం మున్సిపల్ వైస్ చైర్ పర్సన్, కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ అల్లం రమ-నాగేశ్వర్ రావు.ఈ సందర్భంగా కేసముద్రం మున్సిపాలిటి మరియు మండల ప్రజలందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి,తెరల శ్రీనివాస్,చిదురాల వసంతరావు, తెరల సమ్మయ్య, వోలం చంద్రశేఖర్,వెలిశాల కమల్,ప్రేమ్,పిజ్జల వెంకటేశ్వర్లు,సురేందర్,తదితరులు ఉన్నారు.

## కల్వకుర్తి నందిని హోటల్ లో వడ సాంబార్ లో పురుగులు నందిని హోటల్ పై కఠిన చర్యలు తప్పవు ఫుడ్ ఇన్స్పెక్టర్ శ్రీలత& శైలజ






**కల్వకుర్తి. మార్చి 27 తరంగాలు ప్రతినిధి**
నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద ఉన్న నందిని ఉడిపి హోటల్ లో వడ సాంబార్ లోవినియోగదారుడు సాంబార్ వడ తీసుకుంటే అందులో పురుగు ను చూసి ఒక్కసారిగా కంగుతిన్నాడు. నందిని హోటల్ యజమానిని నిలదీయగా మా హోటల్లో పురుగులు రావడం మామూలే తింటే తినండి లేకుంటే లేదు అనే నిర్లక్ష్యపు సమాధానం చెప్పడంతో తన మిత్రుని ద్వారా నాగర్ కర్నూల్ జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ శ్రీలత కు సమాచారం ఇవ్వగా తక్షణమే స్పందించిన ఫుడ్ ఇన్స్పెక్టర్ శ్రీలత నందిని ఉడిపి హోటల్ ని తనిఖీ చేశారు.హోటల్లో గల కిచెన్ రూమ్ అపరిశుభ్రతను చూసి హోటల్ యాజమాని పై తీవ్రంగా ఆగ్రహించారు.కిచెన్ రూమ్ లో అపరిశుభ్రమైన నీటితో నిండి రూమ్ మొత్తం అపరిశుభ్రంగా ఉందని శుభ్రంగా ఉంచాలని వినియోదారులకు నాణ్యత గల టిఫిన్ ని అందించాలని కేసు నమోదు చేసి తగిన పెనాల్టీ విధిస్తామని ఫుడ్ ఇన్స్పెక్టర్ శ్రీలత మరియు శైలజ తెలిపారు.కల్వకుర్తి నియోజకవర్గం ప్రజలు మాట్లాడుతూ వెంటనే స్పందించి కల్వకుర్తికి వచ్చి నందిని హోటల్ పై కేసు నమోదు చేసిన ఫుడ్ ఇన్స్పెక్టర్ శ్రీలత మరియు శైలజ ని కృతజ్ఞతలు తెలియజేశారు.



## శ్రీ సీతారామచంద్రస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి





### కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం

**వరంగల్ ప్రతినిధి, మార్చి 27,తరంగాలు** :జగదభిరాముడు.. లోకాభిరాముడు.. శ్రీ సీతారామచంద్రస్వామి కల్యాణం అంగరంగవైభవంగా జరిగింది.శ్రీరామ నవమి పండుగను పురస్కరించుకొని వరంగల్ నగరం లోని లేబర్ కాలనీ లో కొలువై ఉన్న శ్రీ పంచముఖ నాగవీరేశ్వరాలయం లో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలతో పాటు శివనగర్లో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతారాముల కల్యాణ వైభోగాన్ని కలలారా చూసి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వాహకులు ఈగ మల్లేశంకు శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీ సీతారాముల స్వామి వార్ల ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవనం సాగించేలా దీవించాలని ఆయన శ్రీ సీతారాముల స్వామి వార్లను మనస్ఫూర్తిగా వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శివ శ్రీ భోగేశ్వర శాస్త్రి, వరంగల్ మాజీ మేయర్ కక్కె సారయ్య, బేతి అశోక్, మామిడాల రమేష్, మూడెడ్ల సతీష్, ఆరుగొండ పూర్ణ చందర్,రాజేష్, కృష్ణారావు,శివ బిక్షపతి, భాస్కర్,దేవేందర్, నారాయణ, మల్లారెడ్డి, రాజేందర్, హరినాథ్ ఆలయ కమిటీ సభ్యులు, మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



## జీళ్లచెరువులో వైభవంగా రాములోరి కళ్యాణం






### • హాజరైన క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ భీమిరెడ్డి

**పాలేరు ఆర్సీ, మార్చి 27 (తరంగాలు)** : కూసుమంచి మండలంలో చిన్నతిరుపతిగా పేరుగాంచిన జీళ్లచెరువు గ్రామంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం రాములోరి కళ్యాణం అంగరంగవైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సర్పంచ్ దంపతులు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వామివారి కళ్యాణం కడు రమణీయంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయం ఇన్ చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాహ్మణోత్తముల వేదమంత్రాల నడుమ జగదభిరాముని కళ్యాణ ఘట్టం కన్నుల పండువలా నిర్వహించారు. కళ్యాణం అనంతరం అన్నప్రసాద వితరణ గావించారు. కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనం చేసుకున్నారు. కార్యక్రమం అంతా భక్తిశ్రద్ధలతో పూర్తి చేసినట్లు సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డుసభ్యులు, గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# అసంఘటిత రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- సిఐటియు తొర్రూరు మండల కార్యదర్శి జమ్ముల శ్రీనివాస్.
- మార్చి 30న చలో హైదరాబాద్ కమిషనరేట్ ముట్టడి కరపత్రాల ఆవిష్కరణ.



**తొర్రూరు మార్చి 27 తరంగాలు**
అసంఘటిత రంగ కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని మార్చి 30న నిర్వహించే చలో హైదరాబాద్ లేబర్ కమిషనర్ కార్యాలయ ముట్టడిని జయప్రదం చేయాలని సిఐటియు తొరూరు మండల కార్యదర్శి జమ్ముల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని అన్నారం రోడ్డు కూడలిలో చలో హైదరాబాద్ కమిషనర్ కార్యాలయం ముట్టడి కరపత్రాలను కార్మికులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం కార్మికుల పక్షపాతి అని చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం కార్మికులను నట్టేట ముంచుతుందని ఎన్నికల హామీలు కార్మికులకు ఇచ్చిన హామీలు తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం దొందు దొందే అన్న తీరుగా వ్యవహరిస్తున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను విమర్శించారు. కార్మికులకు సిఎస్సి సంస్థ హెల్త్ టెస్టులను రద్దుచేసి కార్మికులందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలని, జీవో నెంబర్ 12 సవరించి ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా కాకుండా వెల్ఫేర్ బోర్డు ద్వారానే కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలని, కార్మికులు సహజ మరణానికి ఐదు లక్షల రూపాయలు మరియు వారి కుటుంబ సభ్యులు ప్రసూతి సహాయం వివాహ కానుకగా ఒక లక్ష రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. 60 సంవత్సరాలు పైబడిన కార్మికులకు పెన్షన్ పిల్లల చదువులకు స్కాలర్షిప్లు గృహవాసతి అడ్డాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, వెల్ఫేర్ బోర్డు పెండింగ్ క్లెయిమ్స్ వెంటనే నిధులు విడుదల చేయాలని, వెల్ఫేర్ బోర్డు అడ్వైజర్ కమిటీని వెంటనే నియమించి బోర్డు నిధులు కార్మికుల సంక్షేమం కోసమే ఖర్చు చేయాలని, 2009 నుండి రెన్యువల్ కానీ 13 లక్షల పైగా ఉన్న లేబర్ కార్డులను యుద్ధ ప్రాతిపదికన వెంటనే రెన్యువల్ చేయాలని, వెల్ఫేర్ బోర్డు నిధులు దుర్వినియోగం పై సమగ్ర విచారణ జరిపించాలని.. ఇండ్లు లేని భవన నిర్మాణ కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. లేని ఎడల కమిషనరేస్ కార్యాలయ ముట్టడే కాదు రానున్న రోజుల్లో కార్మికులందరినీ ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం తొర్రూరు మండల అధ్యక్షులు పల్లె వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు మారిపల్లి నాగన్న, బిక్షపతి, బాబు, సురేష్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాముని కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్గొండ అర్బీ, మార్చి 27, తరంగాలు :**
నల్గొండలోని రామగిరి శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి వచ్చే సంవత్సరం శ్రీరామనవమి నాటికి మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు.శ్రీరామనవమిని పురస్కరించుకొని శుక్రవారం నల్గొండ పట్టణంలోని రామగిరి దేవాలయంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణోత్సవంలో మంత్రి పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రామగిరి దేవాలయానికి ప్రతి సంవత్సరం వేలాది మంది భక్తులు తరలివస్తారని చెప్పారు.దేవాలయ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించామని, వైకుంఠ దర్శనం, ఉత్తర ద్వార దర్శనం వంటి సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. దర్శన మార్గాల విస్తరణ కోసం అవసరమైన స్థల సేకరణకై ఇప్పటికే చర్చలు జరుపుతున్నామని, నెల రోజుల్లో రిజిస్ట్రేషన్ పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని చెప్పారు. రామగిరి రామాలయానికి గొప్ప చరిత్ర ఉందని గుర్తుచేస్తూ, భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించేలా అభివృద్ధి చేస్తామని తెలిపారు. అలాగే, దేవాలయ భూములకు ఇబ్బంది కాకుండా నేషనల్ హైవే మార్గాన్ని బైపాస్ ద్వారా మళ్లించామని పేర్కొన్నారు.నల్గొండ పట్టణ ప్రజలు శ్రీరాముని కృపతో సుఖ : సంతోషాలతో ఉండాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి సహకారంతో రామగిరి రామాలయాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఉత్తర ద్వార దర్శనానికి కృషి చేస్తానని చెప్పారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై .అశోక్ రెడ్డి, జిల్లా పరిషత్ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి ,మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి ,మాజీ జెడ్పిటిసి పాశం రామ్ రెడ్డి, కార్పొరేటర్లు, భక్తులు ,ప్రజలు పాల్గొన్నారు



# భక్తి పరవశంలో శ్రీరామనవమి వేడుకలు





- శ్రీరామాలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ దంపతులు

**హనుమకొండ ప్రతినిధి , మార్చి 26,తరంగాలు :**
శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని హనుమకొండలో భక్తి శ్రద్ధల మధ్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, ఎన్పిడీసీఎల్ సిఎండీ వరుణ్ రెడ్డితో కలిసి రెవెన్యూ కాలనీలోని శ్రీరామాలయాన్ని సందర్శించారు.ఆలయంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదమంత్రాల నడుమ నిర్వహించిన ఈ పూజల్లో పాల్గొన్న కలెక్టర్ దంపతులు, ప్రజల సంక్షేమం, శాంతి, సౌభ్రాతృత్వం కోసం దేవుడిని ప్రార్థించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, శ్రీరామనవమి పండుగ మనకు ధర్మం, న్యాయం, సత్యనిష్ఠ వంటి విలువలను గుర్తుచేస్తుందని అన్నారు. భగవాన్ శ్రీరాముని ఆదర్శాలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఆచరించాలని సూచించారు. సమాజంలో పరస్పర గౌరవం, ఐక్యత, సౌహార్దత పెంపొందించుకోవాలని కోరారు.పండుగ సందర్భంగా ఆలయానికి భారీగా తరలివచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. స్వచ్ఛత, భద్రత, తాగునీటి వంటి సౌకర్యాలను సమకూర్చినట్లు వివరించారు.భక్తులు భక్తి భావంతో, క్రమశిక్షణతో పూజల్లో పాల్గొని పండుగను ఆధ్యాత్మికంగా జరుపుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అధికారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం






**వరంగల్ ప్రతినిధి , 27 మార్చి, (తరంగాలు)**:వరంగల్ జిల్లా శంభునిపేట విశ్వనాథ కాలనీలో శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో ఆలయ కమిటీ మరియు వేద పండితులు జాగర్లపూడి కోటయ్య శర్మ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం జరిగింది.ఈ కార్యక్రమంలో రాములవారి తరుపున పట్టు వస్త్రాలు సమర్పించి కళ్యాణ మహోత్సవంలో రాయపర్తి మండల రిపోర్టర్ చిర్ర రాజేందర్ దంపతులు మరియు సీతమ్మ వారి తరపున పట్టు వస్త్రాలు సమర్పించి కళ్యాణ మహోత్సవంలో వరంగల్ జిల్లా లారీ అసోసియేషన్ అధ్యక్షులు వేముల భూపాల్ దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో శ్రీ సీతారామస్వామి కళ్యాణ తంతు కార్యక్రమాన్ని వీక్షించారు. ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు కర్నే రవీందర్, కమిటీ మెంబర్ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు,జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, బిజెపి రాష్ట్ర అధికార ప్రథినిది వన్నాల వెంకటరమణ, ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య, జిల్లా మేయర్ గుండు సుధారాణి దంపతులు, మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, మరియు 41 డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్ పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



# కన్నుల పండువగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం





**వరంగల్ ప్రతినిధి, మార్చి 27, తరంగాలు** : వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం దేశాయిపల్లి శంబయ్యాపల్లి గ్రామపంచాయతీలోని శంబయ్యపల్లి శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రీరామనవమి పండుగ సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలు కన్నుల పండువగా అశేష భక్తుల జయ జయ ద్వానాల మధ్య సంప్రదాయబద్ధంగా జరిగాయి. శ్రీరామనవమి సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. శ్రీ సీతారాముల కళ్యాణాన్ని భక్తిశ్రద్ధలతో వీక్షించిన ప్రజలు ఆధ్యాత్మిక ఆనందాన్ని అనుభవించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నిర్వహించిన వేదమంత్రోత్సరానల మధ్య శ్రీ సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. శ్రీరామచంద్రుడు సీతమ్మ తల్లిని మనవాడిన ఘట్టాన్ని తిలకించి భక్తులు పులకించారు.ఈ వేడుకల్లో పాల్గొన్న శంబయపల్లి గ్రామ ప్రజలు ప్రత్యేకమైన పూజలు నిర్వహించి శ్రీ సీతారాముల దివ్య ఆశీర్వాదాలు పొందారు.అనంతరం వారు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

జాతీయ దిన పత్రిక

తరంగాలు

# వైభవంగా శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం






## పట్టు వస్త్రాలు సమర్పించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**హన్మకొండ ప్రతినిధి,27 మార్చి, తరంగాలు :** శ్రీ రామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని హన్మకొండ మడికొండలోని శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కే.ఆర్. నాగరాజు సందర్శించారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు.శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయానికి వెళ్లి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సంప్రదాయబద్ధంగా ఎమ్మెల్యే ను ఆహ్వానించి వేదమంత్రోచ్ఛారణల నడుమ పూజా కార్యక్రమాలు నిర్వహించారు.తొలుత ఆలయ ప్రధాన అర్చకులు వేద మంత్రాల నడుమ పూర్ణ కుంభంతో ఎమ్మెల్యే నాగరాజు కు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా సీతారామచంద్ర స్వామివారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమం భక్తి పరవశంలో, వైభవంగా కొనసాగగా, ఎమ్మెల్యే స్వామివారి దివ్య ఆశీస్సులు పొందుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమం, వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ శ్రీరామనవమి పర్వదినం మన భారతీయ సనాతన సంస్కృతికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. శ్రీరాముడు సత్యం, ధర్మం, న్యాయం, కర్తవ్యపాలనకు నిలువెత్తు నిదర్శనమని, ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. సమాజంలో శాంతి, సౌహార్దం, నైతిక విలువలు పెంపొందించడంలో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రజలంతా శ్రీరాముని బాటలో నడుస్తూ నిజాయితీ, క్రమశిక్షణ, సేవాభావంతో జీవించాలని సూచించారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో జీవించాలని శ్రీ సీతారామచంద్ర స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ముఖ్యంగా వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలపై స్వామివారి కృప ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ పవిత్ర సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ శ్రీరామనవమి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మెట్టు రామలింగేశ్వర స్వామి ఆలయ ఛైర్మన్ పైడిపాల రఘుచందర్, రామాలయ ఛైర్మన్ పల్లపు అర్జున్, డైరెక్టర్స్, కాజీపేట మండలం అధ్యక్షుడు సారంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మడికొండ నాయకులు కార్యకర్తలు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# కళాకారులు దేవుని రూపాలు

మంజుల పత్తిపాటి



కళాకారుడి కష్టాలు
కనుమరుగవుతున్న వేళ...
వేదికలు మూతపడితే
వాళ్ల ఊపిరి కూడా
ఆగిపోతుంది;
చప్పట్లు లేకపోతే
మనసే మౌనమైపోతుంది...
కలలతో వచ్చిన వారు
కాలంతో పోరాడుతున్నారు;
కళను నమ్ముకున్న వారు
జీవితాన్ని మోస్తున్నారు...
ఒకప్పుడు వెలుగుల మధ్య
వెలిగిన ఆ ముఖాలు
ఇప్పుడు గుర్తుల కోసం
గడపలు తడుతున్నాయి...
పాట పాడిన గొంతులు
పని కోసం తలవంచుతున్నాయి;
నాట్యం చేసిన పాదాలు
నడవడానికి కూడా అలసిపోతున్నాయి...
ఇది వారి తప్పు కాదు,
ఇది కాలం మార్పు మాత్రమే;
కాని కళను మర్చిపోవడం
మన తప్పే కదా...
అందుకే---
రండి... కళాకారుడిని కాపాడుకుందాం,
రండి... కళను నిలబెట్టుకుందాం;
ఒక చప్పటి ఇచ్చినా
ఒక జీవితం నిలుస్తుంది...
ఒక చూపు చూసినా
ఒక ఆశ పుడుతుంది;
మన మద్దతు ఉంటేనే
వారి కళ బతుకుతుంది...
కనుమరుగవుతున్న ఈ వెలుగును
మళ్లీ వెలిగిద్దాం మనం;
కళాకారుడి జీవితం
మళ్లీ రంగస్థలం పై మెరవాలి
వారి కళ్లలో ఆనందం చూడాలని
కోరుకుంటూ



రచన: మంజుల పత్తిపాటి
మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్,
చరవాణి 9347042218
యాదాద్రి భువనగిరి జిల్లాతెలంగాణ రాష్ట్రం.

# రామ్‌చరణ్..నీ వ్యక్తిత్వమే శ్రీరామరక్ష

### తనయుడికి చిరంజీవి విషెష్

రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా సోషల్ మీడియాలో సందడి నెలకొంది. 'పెద్ది' గ్లింప్స్‌తో అభిమానుల్లో జోష్ పెంచారు. కుమారుడికి శుభాకాంక్షలు చెబుతూ చిరంజీవి అరుదైన ఫొటోలను పంచుకున్నారు. 'చరణ్ బాబు.. చిన్నప్పుడు నా వేలు పట్టుకొని నడిచిన స్థాయి నుంచి.. ఈరోజు ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచే స్థాయికి ఎదగడం చూస్తుంటే నాకు చాలా గర్వంగా ఉంది. సినిమా, వ్యక్తిగత జీవితాన్ని నువ్వు బ్యాలెన్స్ చేసే విధానం, కుటుంబంపై నీకున్న బాధ్యత, దేవుడిపై భక్తి, క్రమశిక్షణ, నీ విలువలు.. వీటిని చూసిన ప్రతిసారీ నీపై నా ప్రేమ, గౌరవం మరింత పెరుగుతూనే ఉన్నాయి. ఆ దేవుడి ఆశీస్సులు, అభిమానుల ప్రేమాభిమానాలు నిన్ను ఉన్నత శిఖరాలకు నడిపించాలని కోరుకుంటున్నాను' అని చిరంజీవి తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. 'పుట్టినరోజు శుభాకాంక్షలు మై స్వీటెస్ట్ కజిన్. ఈ ఇయర్ 'పెద్ది' మూవీ పెద్ద సక్సెస్ ఇవ్వాలని కోరుకుంటున్నా అంటూ అల్లు అర్జున్ తెలిపారు. 'హ్యాపీ బర్త్‌డే అన్నయ్య! నువ్వు చిన్నప్పుడు ఎంత అల్లరి చేసేవాడివో నాకు ఇప్పటికీ గుర్తుంది. కానీ ఇప్పుడు నిన్ను చూస్తుంటే చాలా గర్వంగా ఉంది. ఇంతటి విజయాన్ని అందుకున్నా కూడా నువ్వు ఎంతో వినయంగా ఉంటావు. నీలో ఆ లక్షణం నాకు ఎంతో ఇష్టం. జీవితాన్ని నువ్వు డీల్ చేసే విధానం నన్ను ఎప్పుడూ ఆశ్చర్యపరుస్తుంది. అనవసరమైన హడావుడి, డ్రామాలు లేకుండా సైలెంట్‌గా ఉంటూనే నీలోని ప్రేమను, బలాన్ని చూపిస్తావు. నువ్వే నా ధైర్యం. ఐ లవ్ యూ అని వరుణ్ తేజ్ పోస్ట్ పెట్టాడు. 'హ్యాపీ



బర్త్‌డే రామ్ చరణ్. పెద్ది గ్లింప్స్ అదిరిపోయింది. ఈ సినిమాతో నువ్వు మరో బ్లాక్‌బస్టర్ అందుకోవాలని కోరుకుంటున్నా అని నారా రోహిత్ విషెష్ చెప్పాడు.

## రామ్‌చరణ్‌కు పవన్ బర్త్‌డే విషెష్



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా జనసేనాని, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సోషల్ మీడియా వేదికగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. చరణ్ వ్యక్తిత్వం, కృషి, విలువలను ప్రశంసిస్తూ పవన్ రాసిన సందేశం అభిమానులను ఎంతో ఆకట్టుకుంది. నటన పట్ల అంకితభావంతో ప్రతి సినిమాను ఎంతో కష్టపడి పూర్తి చేసే చరణ్ నిబద్ధతను పవన్ ప్రత్యేకంగా కొనియాడారు. వృత్తి పరంగానే కాకుండా, వ్యక్తిగత జీవితంలోనూ చరణ్ ఉన్నతమైన విలువలను పాటిస్తాడని ఆయన పేర్కొన్నారు. కుటుంబ బంధాలకు ఇచ్చే ప్రాధాన్యత, పెద్దల పట్ల గౌరవం, తోటి నటులు మరియు సాంకేతిక నిపుణుల పట్ల చూపించే మర్యాద చరణ్‌ను ప్రత్యేక వ్యక్తిగా నిలబెడతాయని పవన్ అభిప్రాయపడ్డారు.

ముఖ్యంగా చరణ్‌లోని ఆధ్యాత్మికత, దైవభక్తి ఆయనకు ఎల్లప్పుడూ మార్గదర్శకంగా ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. చరణ్ మరెన్నో విజయాలు సాధించాలని, ఆయుష్షు, ఆరోగ్యం, ఆనందంతో జీవితాన్ని కొనసాగించాలని దేవుడిని ప్రార్థిస్తూ పవన్ కళ్యాణ్ తన శుభాకాంక్షలను ముగించారు.

## పవన్ తనయుడితో రామ్‌చరణ్


### బర్త్‌డే విషెస్ చెబుతూ అన్నాలెజ్నెవా పోస్ట్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నేడు తన పుట్టినరోజును ఘనంగా జరుపుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా అభిమానులు, సినీ ప్రముఖులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తుండగా, సోషల్ మీడియా అంతా చరణ్ బర్త్‌డే పోస్టులతో నిండిపోయింది. ముఖ్యంగా మెగా ఫ్యామిలీ సభ్యులు షేర్ చేసిన ప్రత్యేక ఫోటోలు, సందేశాలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ప్రస్తుతం చరణ్ దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న 'పెద్ది' సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఇటీవల షూటింగ్ సమయంలో గాయపడినప్పటికీ, త్వరగా కోలుకుని మళ్లీ సెట్స్‌లోకి వచ్చి అభిమానులను కలవడం ఫ్యాన్స్‌కు రిలీఫ్ ఇచ్చింది. ఈ బర్త్‌డే సందర్భంగా ఒక అన్‌సీన్ ఫోటో సోషల్ మీడియాలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పవన్ కళ్యాణ్ భార్య అన్నా లెజ్నెవా తన కుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్ తో కలిసి చరణ్ ఉన్న ఒక క్యూట్ ఫోటోను షేర్ చేస్తూ బర్త్‌డే విషెస్ తెలిపారు. 'మార్క్ మరియు మా కుటుంబం తరపున చరణ్ అన్నకు హ్యాపీ బర్త్‌డే' అంటూ ఆమె చేసిన పోస్ట్ అభిమానులను ఆకట్టుకుంది. ఆ ఫోటోలో చరణ్ పక్కన కూర్చుని మార్క్ ఫోన్ చూస్తుండగా, చరణ్ ఎంతో ప్రేమగా అతన్ని గమనిస్తున్న తీరు నెటిజన్లను ఫిదా చేసింది. సాధారణంగా పవన్ కళ్యాణ్ కుటుంబానికి సంబంధించిన ఫోటోలు చాలా అరుదుగా బయటకు వస్తుంటాయి. అలాంటిది ఈ సందర్భంలో బయటకు రావడంతో మెగా ఫ్యాన్స్ ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.

# బళ్లారిలో భారత కబడ్డీ క్యాంప్

బళ్లారి(కర్ణాటక): ప్రతిష్ఠాత్మక ఆసియా గేమ్స్‌లో పతకాలే లక్ష్యంగా భారత పురుషుల, మహిళల కబడ్డీ జట్లు పక్కా ప్రణాళికతో సిద్ధమవుతున్నాయి. జపాన్ వేదికగా ఈ ఏడాది ఆఖర్లో జరుగనున్న ఆసియా గేమ్స్‌ను దృష్టిలో పెట్టుకుని భారత కబడ్డీ జట్టు బళ్లారిలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్యాంప్‌లో శిక్షణ పొందుతున్నాయి. ఈనెల 27 నుంచి మొదలై ఏప్రిల్ 2వ తేదీ వరకు జరిగే ఈ శిక్షణాశిబిరంలో స్టార్ కబడ్డీ ప్లేయర్లు నవీన్‌కుమార్, పవన్ సెహ్రావత్, అర్జున్ దేశ్వాల్, సోనాలీ విష్ణు షింగటే ట్రైనింగ్ తీసుకుంటున్నారు. హై ఫెర్ఫార్మెన్స్ స్ట్రెంథ్ అండ్ కండీషనింగ్ క్యాంప్‌లో ప్లేయర్ల ఫిట్‌నెస్‌తో పాటు మెళకువలపై దృష్టి సారించనున్నారు.

## ఉత్తమ ప్లేయర్లుగా హార్దిక్, నవనీత్



న్యూఢిల్లీ: తమ అద్భుత ప్రదర్శనతో దేశానికి చిరస్మరణీయ విజయాలందించిన హార్దిక్ సింగ్, నవనీత్‌కౌర్ ప్రతిభకు తగిన గుర్తింపు లభించింది. శుక్రవారం హాకీ ఇండియా(హెచ్ఐ) అవార్డుల కార్యక్రమంలో హార్దిక్‌సింగ్‌తో పాటు నవనీత్‌కౌర్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద ఇయర్' అవార్డులు దక్కాయి. మాస్కో ఒలింపిక్స్‌లో పసిడి పతకం గెలిచిన భారత జట్టులో సభ్యుడైన జాఫర్ ఇక్బాల్‌కు 'ధ్యాన్‌చంద్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్' అవార్డు లభించింది.

THARANGALU DAILY NEWS
శనివారం, 28 మార్చి, 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

# భక్తి పారవశ్యంలో మునిగిన భారతావని

- దేశవ్యాప్తంగా వైభవంగా శ్రీరామనవమి వేడుకలు
- లోకకల్యాణార్థం జరిగిన సీతారాముల కల్యాణ మహోత్సవం
- అయోధ్య నుంచి భద్రాద్రి వరకు మారుమోగిన రామనామ స్మరణ
- ఆదర్శ పురుషుని జన్మదినోత్సవంతో పులకించిన పుణ్యక్షేత్రాలు



**మార్చి 27 (తరంగాలు ప్రతినిధి):** చైత్ర శుద్ధ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈరోజు దేశవ్యాప్తంగా శ్రీరామనవమి వేడుకలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. వసంత రుతువులో వచ్చే ఈ పండుగ శ్రీరాముని జన్మదినంతో పాటు సీతారాముల కల్యాణ మహోత్సవంగా కూడా ప్రసిద్ధి చెందింది. తెల్లవారుజాము నుంచే భక్తులు పవిత్ర నదులలో స్నానాలు ఆచరించి, సమీపంలోని రామాలయాలకు పోటెత్తారు. ఆలయాలన్నీ విద్యుత్ దీప కాంతులతో, మామిడి తోరణాలతో, పుష్ప అలంకరణలతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. ప్రతి గల్లీలోనూ, ప్రతి గ్రామంలోనూ శ్రీరామ చంద్రమూర్తి నామస్మరణ మారుమోగుతూ భక్తిరసాన్ని కురిపిస్తోంది. పానకం, వడపప్పు నైవేద్యాల పంపిణీతో తెలుగు రాష్ట్రాల్లోని వీధులన్నీ పండుగ వాతావరణాన్ని తలపిస్తున్నాయి. రామాయణ మహాకావ్యం కేవలం ఒక కథ మాత్రమే కాకుండా భారతీయుల జీవన విధానంలో అంతర్భాగంగా నిలిచింది. శ్రీరాముడు సత్యం, ధర్మం, త్యాగం అనే విలువలపై తన జీవితాన్ని నిర్మించుకుని 'మర్యాద పురుషోత్తముడు'గా కీర్తించబడ్డాడు. తండ్రి మాట కోసం అడవులకు వెళ్లడం, ఏకపత్నీ వ్రతాన్ని అనుసరించడం, శరణు కోరిన వారిని రక్షించడం వంటి గుణాలు ఆయనను సర్వకాల సర్వావస్థల్లోనూ ఆదర్శప్రాయుడిని చేశాయి. ఈ పండుగ కేవలం ఒక వేడుకగానే కాకుండా, మనిషి తన జీవితంలో ధర్మాన్ని ఎలా అనుసరించాలో గుర్తు చేసే గొప్ప సందర్భం. అందుకే తరతరాలుగా రామ నామం భారతీయుల హృదయాల్లో చెక్కుచెదరకుండా నిలిచిపోయింది. నేటి సమాజానికి రాముని ఆదర్శాలు ఎంతో అవసరమని ఆధ్యాత్మిక వేత్తలు ఈ సందర్భంగా ఉద్ఘాటిస్తున్నారు.

ముఖ్యంగా దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచల పుణ్యక్షేత్రంలో సీతారాముల కల్యాణ మహోత్సవం కన్నుల పండువగా సాగింది. ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి మరియు ఇతర ప్రముఖులు స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. భద్రాద్రి రామయ్యను దర్శించుకోవడానికి భక్తులు వేల సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన భారీ పందిళ్లలో వేద మంత్రోచ్చారణల మధ్య, మంగళ వాయిద్యాల మోతతో జరిపిన కల్యాణ వేడుకను చూసి భక్తులు పులకించిపోయారు. అభినవ రాముడిగా కొలవబడే స్వామివారి రూపం భక్తులకు కనువిందు చేసింది. ఈ అద్భుత ఘట్టాన్ని వీక్షించేందుకు వివిధ రాష్ట్రాల నుంచి యాత్రికులు తరలిరావడంతో భద్రాచలం ఆధ్యాత్మిక సంద్రంలా మారింది. ఉత్తర భారతదేశంలోని అయోధ్యలో కూడా శ్రీరామనవమి వేడుకలు చారిత్రాత్మక రీతిలో జరుగుతున్నాయి. కొత్తగా నిర్మించిన భవ్య రామమందిరంలో బాలరాముడికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. సూర్య కిరణాలు స్వామివారి నుదుటిపై తిలకంలా ప్రకాశించేలా చేసిన 'సూర్య తిలక్' కార్యక్రమం భక్తులను విస్మయానికి గురిచేసింది. లక్షలాది మంది భక్తులు సరయూ నదిలో పుణ్యస్నానాలు ఆచరించి, రామజన్మభూమిని దర్శించుకున్నారు. అయోధ్య వీధులన్నీ జై శ్రీరామ్ నినాదాలతో హోరెత్తుతున్నాయి. దేశ విదేశాల నుంచి వచ్చిన పర్యాటకులు ఈ ఆధ్యాత్మిక వైభవాన్ని చూసి తన్మయత్వం చెందారు. అయోధ్యలో నెలకొన్న ఈ ఉత్సాహం దేశవ్యాప్తంగా ఉన్న రామ భక్తులలో కొత్త ఉత్తేజాన్ని నింపింది. గ్రామాల్లోని చిన్న చిన్న రామాలయాల వద్ద కూడా భక్తిభావం వెల్లివిరిసింది. స్థానిక యువకులు, పెద్దలు కలిసి చలువ పందిళ్లు వేసి, ముగ్గులతో ఆలయ పరిసరాలను తీర్చిదిద్దారు. మధ్యాహ్నం వేళ నిర్వహించిన అన్నదాన కార్యక్రమాలు కులమతాలకు అతీతంగా ప్రజలను ఏకం చేశాయి. చల్లని పానకం, పళ్లరసాలను పంపిణీ చేస్తూ ఎండ వేడి నుంచి భక్తులకు ఉపశమనం కలిగించారు. సాయంత్రం వేళల్లో అనేక చోట్ల శోభాయాత్రలు, భజన కీర్తనలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. వీధి వీధినా వెలిసిన సీతారాముల విగ్రహాల వద్ద స్థానిక ప్రజలు సామూహికంగా పూజలు నిర్వహిస్తూ తమ భక్తిని చాటుకుంటున్నారు. ఈ ఐక్యత భారతీయ సంస్కృతికి అద్దం పడుతోంది. శ్రీరామనవమి సందర్భంగా ప్రభుత్వ యంత్రాంగం మరియు స్వచ్ఛంద సంస్థలు ఎంతో చురుగ్గా వ్యవహరిస్తున్నాయి. వేసవి తీవ్రత దృష్ట్యా ఆలయాల వద్ద భక్తులకు ఎండ తగలకుండా ప్రత్యేక కప్పులను ఏర్పాటు చేశారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. ముఖ్యమైన కూడళ్లలో ట్రాఫిక్ నియంత్రణ చేస్తూ భక్తులకు ఇబ్బంది కలగకుండా చూస్తున్నారు. వైద్యారోగ్య శాఖ సిబ్బంది కూడా ప్రాథమిక చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేసి అందుబాటులో ఉన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడపడం ద్వారా రవాణా సౌకర్యాలను మెరుగుపరిచింది. ఇటు అధికార యంత్రాంగం, అటు స్వచ్ఛంద కార్యకర్తలు సమన్వయంతో పండుగను విజయవంతం చేస్తున్నారు.

సామాజిక మాధ్యమాలు కూడా శ్రీరామ నామ స్మరణతో నిండిపోయాయి. వాట్సాప్, ఫేస్‌బుక్, ఎక్స్ వంటి వేదికలపై ప్రజలు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటున్నారు. రామాయణంలోని శ్లోకాలు, స్వామివారి సుందర రూపాలు మరియు కల్యాణ దృశ్యాల వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. డిజిటల్ మాధ్యమాల ద్వారా దూర ప్రాంతాల్లో ఉన్న వారు కూడా తమ స్వగ్రామాలలోని వేడుకలను ప్రత్యక్షంగా చూస్తూ పరవశిస్తున్నారు. ఈ సాంకేతిక పరిజ్ఞానం ఆధ్యాత్మికతను యువతకు మరింత చేరువ చేస్తోంది. అనేక మంది యూట్యూబర్లు పండుగ విశేషాలను ప్రత్యక్ష ప్రసారం చేస్తూ భక్తులకు స్వామివారి దర్శన భాగ్యాన్ని కల్పిస్తున్నారు. డిజిటల్ యుగంలో కూడా సనాతన ధర్మం ఎంతో బలంగా ఉందనడానికి ఇది ఒక నిదర్శనం. ఆర్థికంగా కూడా ఈ పండుగ మార్కెట్లలో కొత్త కళను తీసుకువచ్చింది. పూలు, పండ్లు, పూజా సామాగ్రి విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. వస్త్ర దుకాణాలు మరియు స్వీట్ షాపులు కస్టమర్లతో కిక్కిరిసిపోయాయి. పండుగ పూట కొత్త దుస్తులు ధరించి పూజల్లో పాల్గొనడం మన సంప్రదాయం కావడంతో వ్యాపార సంస్థలు ప్రత్యేక డిస్కౌంట్లను ప్రకటించాయి. ఇది స్థానిక వ్యాపారులకు మరియు చేతివృత్తుల వారికి మంచి ఉపాధిని కల్పిస్తోంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో జరిగే తిరునాళ్లు స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఊతాన్నిస్తున్నాయి. పండుగలు కేవలం ఆధ్యాత్మిక తృప్తిని మాత్రమే కాకుండా, సమాజంలోని వివిధ వర్గాల ఆర్థిక ఎదుగుదలకు కూడా దోహదపడుతున్నాయి. పర్యావరణ స్పృహతో పండుగ జరుపుకోవాలనే అవగాహన కూడా ఈసారి మెరుగ్గా కనిపిస్తోంది. ప్లాస్టిక్ రహిత అలంకరణలకు ప్రాధాన్యత ఇస్తూ చాలా మంది భక్తులు సహజ సిద్ధమైన ఆకులు, పూలను ఉపయోగిస్తున్నారు. పానకం పంపిణీకి మట్టి పాత్రలు లేదా పేపర్ కప్పులను వాడుతూ పర్యావరణ పరిరక్షణకు తమవంతు కృషి చేస్తున్నారు. ఆలయ నిర్వాహకులు కూడా పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి, చెత్తను ఎప్పటికప్పుడు తొలగిస్తున్నారు. ఈ సామాజిక బాధ్యతతో కూడిన ఆధ్యాత్మికత పండుగ వెలుగును మరింత పెంచుతోంది. ప్రకృతిని ఆరాధించడం కూడా మన ధర్మంలో ఒక భాగమేనని ఈ చర్యలు నిరూపిస్తున్నాయి. భవిష్యత్తు తరాలకు క్లీన్ అండ్ గ్రీన్ పండుగల సంప్రదాయాన్ని అందించాల్సిన అవసరం ఉంది. మొత్తానికి శ్రీరామనవమి వేడుకలు మానవత్వానికి, ధర్మానికి పట్టం కడుతూ దేశవ్యాప్తంగా ఘనంగా ముగిశాయి. రాముడి జీవితం నుండి క్రమశిక్షణ, సత్యం మరియు సేవా భావాన్ని అలవరచుకోవాలని ప్రతి ఒక్కరూ సంకల్పం తీసుకున్నారు. లోకమంతా శాంతి సౌఖ్యాలతో వర్ధిల్లాలని, అకాల వర్షాలు మరియు కరువు కాటకాలు లేకుండా ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆ సీతారాములను ప్రార్థించారు. ఆధ్యాత్మిక పరిమళాలు వెదజల్లుతూ జరిగిన ఈ ఉత్సవం అందరిలోనూ కొత్త ఆశలను, ఆశయాలను నింపింది. రాబోయే రోజుల్లో కూడా రామరాజ్య స్ఫూర్తితో సమాజం పురోగమించాలని కోరుకుంటూ భక్తులు తమ ఇళ్లకు పయనమయ్యారు. ఈ పండుగ అందించిన ఉత్సాహం ప్రతి ఒక్కరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతుంది.

# ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించాలి

- రాయపర్తి ఎస్ఐ ముత్యం రాజేందర్




రాయపర్తి, మార్చి 27,తరంగాలు : రోడ్డు ప్రమాదాల వల్ల అమూల్యమైన ప్రాణాలు కోల్పోతున్న దృశ్య ప్రతి వాహన చోదకులు రోడ్డు భద్రత నియమాలను విధిగా పాటించాలని రాయపర్తి ఎస్సై ముత్యం రాజేందర్ సూచించారు. శుక్రవారం రాయపర్తి మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ పరిధిలో అరైవ్ అలైవ్ అనే కార్యక్రమంలో భాగంగా ఎస్సై ముత్యం రాజేందర్ రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపడం, సేఫ్ అండ్ డిఫెన్సింగ్ డ్రైవింగ్ పద్ధతులు అనుసరించడం ద్వారా ప్రమాదాలు తగ్గించవచ్చన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, నాలుగు చక్రాల వాహనదారులు సీటు బెల్టు ధరించాలన్నారు. అతివేగం గా, మద్యం సేవించి, మొబైల్ ఉపయోగించి వాహనాలు నడపవద్దని పేర్కొన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతాయని వివరించారు. డ్రైవింగ్ చేసేటప్పుడు ఫోన్ మాట్లాడటం వల్ల దృష్టి మళ్లి ప్రమాదాలు జరుగుతున్నాయని, దీనిని నివారించాలని కోరారు. ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ, ప్రతి ఒక్కరూ 'అరైవ్ అలైవ్' లక్ష్యానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, స్థానిక యువత మరియు వాహనదారులు పాల్గొన్నారు.

# టీమిండియాలోకి వైభవ్ సూర్యవంశీ..


## ఇక పరుగుల వరద పారడం ఖాయమా?




క్రికెట్ ప్రపంచంలో తారాజువ్వ మాదిరిగా వచ్చిన యువ ఆటగాడు వైభవ్ సూర్యవంశీ ప్రస్తుతం భారత క్రికెట్‌లో హాట్ టాపిక్‌గా మారాడు. కేవలం 14 ఏళ్ల 23 రోజుల వయసులోనే ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ తరఫున అరంగేట్రం చేసి చరిత్ర సృష్టించాడు. తన తొలి మ్యాచ్‌లోనే శార్దూల్ ఠాకూర్ వేసిన మొదటి బంతిని సిక్సర్‌గా మలచి అందరినీ ఆశ్చర్యపరిచాడు. అంతటితో ఆగకుండా, కేవలం మూడో మ్యాచ్‌లోనే గుజరాత్ టైటాన్స్ పై 35 బంతుల్లో సెంచరీ సాధించి, యూసుఫ్ పఠాన్ పేరిట ఉన్న ఫాస్టెస్ట్ సెంచరీ రికార్డును బద్దలు కొట్టాడు. ఐపీఎల్‌కే పరిమితం కాకుండా అంతర్జాతీయ స్థాయిలోనూ వైభవ్ తన సత్తా చాటాడు. ఇటీవల జరిగిన అండర్-19 ప్రపంచకప్ ఫైనల్లో ఇంగ్లాండ్‌పై కేవలం 80 బంతుల్లోనే 175 పరుగులు (15 సిక్సర్లు, 15 ఫోర్లు) చేసి భారత్‌కు టైటిల్ అందించాడు. ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా పర్యటనల్లోనూ అతని ప్రదర్శన నిలకడగా ఉండటం విశేషం. అంతర్జాతీయ క్రికెట్ మండలి నిబంధనల ప్రకారం అంతర్జాతీయ క్రికెట్ ఆడేందుకు కనీస వయసు 15 సంవత్సరాలు. మార్చి 27, 2026 నాటికి వైభవ్ 15వ ఏట అడుగుపెట్టడంతో, అధికారికంగా టీమిండియా సీనియర్ జట్టుకు ఎంపికయ్యే అర్హత సాధించాడు. గతంలో పాకిస్థాన్‌కు చెందిన హసన్ రజా అతి చిన్న వయసులో టెస్ట్ క్రికెట్ ఆడిన రికార్డు ఉంది. ఇప్పుడు వైభవ్ కూడా అదే దారిలో ముందుకు సాగుతున్నాడు. త్వరలోనే రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి దిగ్గజాలతో కలిసి ఆడే అవకాశం ఈ యువ సంచలనానికి దక్కే అవకాశం ఉంది. ప్రస్తుతం ఐపీఎల్ 2026లో రాజస్థాన్ రాయల్స్ తరఫున బిజీగా ఉన్న అతడు, మార్చి 30న చెన్నై సూపర్ కింగ్స్ తో జరిగే మ్యాచ్‌లో మళ్లీ బరిలోకి దిగనున్నాడు. ఇక భవిష్యత్తుపై చూస్తే, 2027 వన్డే ప్రపంచకప్ కోసం టీమిండియా సెలెక్టర్లు వైభవ్‌ను కూడా పరిశీలించే అవకాశాలు కనిపిస్తున్నాయి. అతని ప్రస్తుత ఫామ్, ఆత్మవిశ్వాసం చూస్తుంటే, బీసీసీఐకి ఇది తీపి తలనొప్పిగా మారే అవకాశముంది. మొత్తానికి, చిన్న వయసులోనే భారీ రికార్డులు సృష్టిస్తూ ముందుకు దూసుకెళ్తున్న వైభవ్ సూర్యవంశీ భారత క్రికెట్‌కు మరో సూపర్ స్టార్‌గా మారడం ఖాయమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# ధనాధన్ దంచుడే..నేటి నుంచి ఐపీఎల్

## హైదరాబాద్, బెంగళూరు మధ్య తొలి పోరు



బెంగళూరు: అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న క్రికెట్ పండుగ రానే వచ్చింది. మండు వేసవిలో ఇంటిల్లిపాదిని అలరించేందుకు అన్ని హంగులతో ఐపీఎల్ ముస్తాబైంది. సొంతగడ్డపై ప్రతిష్టాత్మక టీ20 ప్రపంచకప్ విజయాన్ని ఆస్వాదిస్తూనే ఐపీఎల్ మజాను పొందేందుకు ఫ్యాన్స్ ఆసక్తితో ఎదురుచూస్తున్నారు. 18 సీజన్లు విజయవంతంగా పూర్తి చేసుకుని 19వ సీజన్‌లోకి అడుగుపెడుతున్న ఐపీఎల్..ఈసారి మరింత జోష్‌ను అందించడం ఖాయంగా కనిపిస్తున్నది. పొట్టి ప్రపంచకప్‌తో కోట్లాది మంది అభిమానుల కల నెరవేరిన వేళ ఐపీఎల్ రెట్టింపు క్రేజ్‌తో దుమ్మురేపే అవకాశముంది. శనివారం చిన్నస్వామి స్టేడియం వేదికగా డిఫెండింగ్ చాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ), సన్‌రైజర్స్ హైదరాబాద్(ఎస్‌ఆర్‌హెచ్) జట్ల మధ్య పోరుతో ఐపీఎల్‌కు అధికారికంగా తెరలేవనుంది. గతానికి భిన్నంగా ఈసారి ఎలాంటి ఆరంభ వేడుకలు లేకుండానే ఐపీఎల్ సాదాసీదాగా మొదలుకానుంది. గతేడాది తొక్కిసలాటలో మరణించిన 11 మందికి నివాళిగా ఈసారి ప్రారంభ కార్యక్రమాన్ని మినహాయించారు. వారికి మద్దతుగా నిలిచేందుకు స్టేడియంలో 11 సీట్లను మృతుల కుటుంబాలకు కేటాయించారు. దీనికి తోడు మ్యాచ్ రోజు ఆర్‌సీబీ ప్లేయర్లంతా 11 నంబర్ జెర్సీ ధరించి ప్రాక్టీస్‌లో పాల్గొననున్నారు. 18 ఏండ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ నిరుడు ఐపీఎల్ టైటిల్‌ను ముద్దాడిన ఆర్‌సీబీ మరోమారు అదే ఫీట్‌ను పునరావృతం చేయాలని చూస్తున్నది. పరుగుల వరద పారే అవకాశమున్న చిన్నస్వామిలో సన్‌రైజర్స్‌ను తొలి పోరులో ఎలా ఎదుర్కొవాలనే దానిపై దృష్టి పెట్టింది. స్టార్ బౌలర్ల గైర్హాజరీలో ఇరు జట్లు ఒకింత బలహీనంగా కనిపిస్తున్నా.. బ్యాటింగ్ పరంగా చాలా బలంగా ఉన్నాయి. చిన్నస్వామి ఫ్లాట్ వికెట్‌పై ఈసారి 300 మార్క్ టచ్ అవుతుందా అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఓవైపు ఇషాన్ కిషన్, అభిషేక్‌శర్మ, హెడ్, క్లాసెన్‌తో హైదరాబాద్ దుర్భేద్యంగా కనిపిస్తుంటే..కోహ్లీ, దేవిడ్, సాల్ట్, బెతెల్, రజత్, షెఫర్డ్‌తో ఆర్‌సీబీ అంతే పటిష్టంగా ఉంది.

# ముంబై ఇండియన్స్‌పై రోహిత్ శర్మ హ్యాట్రిక్..

ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో విజయవంతమైన సారథుల్లో ఒకడైన రోహిత్ శర్మ అలవోకగా సిక్సర్లు కొడుతాడని తెలుసు. బౌలర్లను వణికిస్తూ తనమార్క్ ఫుల్‌షాట్లతో అలరించే హిట్‌మ్యాన్‌కు ఐపీఎల్‌లో అరుదైన రికార్డుంది. బ్యాటుతో విధ్వంసం సృష్టించే రోహిత్.. బంతితోనూ రాణించి హ్యాట్రిక్ తీశాడు. అది కూడా ముంబై ఇండియన్స్(వీబఎమ్ఖఱ ×అఇఖుఅం)పైన. ఐపీఎల్ చరిత్రలో అమిత్ మిశ్రా మూడు సార్లు ఈ ఫీట్‌తో రికార్డు నెలకొల్పాడు. ఈ మెగా ఈవెంట్‌లో ఇప్పటివరకూ వరుసగా మూడు వికెట్లు తీసిన బౌలర్లు ఎవరంటే..?

ఐపీఎల్ కొత్త సీజన్ వస్తుందంటే చాలు రికార్డుల గురించిన చర్చ జరుగుతుంది. అత్యధిక పరుగులు, ఎక్కువ వికెట్లు.. రికార్డు బ్రేకర్స్ ఎవరు? వంటివి ఓసారి గుర్తు చేసుకుంటారంతా. హ్యాట్రిక్ తీసిన బౌలర్ల పేర్లు కూడా తెరమీదకు వస్తుంటాయి. వీరిలో అమిత్ మిశ్రా(ూఎఖ వీఅంస్త్రతీఖ) రికార్డు స్థాయిలో మూడుసార్లు హ్యాట్రిక్ తీశాడు. ఆరంభ సీజన్‌లోనే దక్కన్ చార్జర్స్‌పై వరుసగా మూడు వికెట్లు తీసిన ఈ లెగ్ స్పిన్నర్.. 2011లో కింగ్స్ లెవన్ పంజాబ్‌పై, 2013లో పుణే వారియర్స్‌పై హ్యాట్రిక్ నమోదు చేశాడు. భారత మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ రెండుసార్లు హ్యాట్రిక్‌తో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. రోహిత్ శర్మ 2009లో ముంబై ఇండియన్స్‌పై హ్యాట్రిక్ తీశాడు. వరుస బంతుల్లో అభిషేక్ నాయర్, హర్భజన్ సింగ్‌లను బౌల్డ్ చేసి.. జేపీ డుమినీని క్యాచ్ ఔట్ ద్వార వెనక్కి పంపి మూడో వికెట్ సాధించాడు.